ANN తెలుగు
Follow: @ANNTELUGU
07-11-2025
# మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 319 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## బీహార్‌లో తొలిదశ పోలింగ్ పూర్తి
### 64.46 శాతం పోలింగ్ నమోదు

**మహా:** బీహార్ లో తొలిదశ పోలింగ్ పూర్తయింది. 18 జిల్లాల్లోని 121 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు అధికారులు. సాయంత్రం 6 గంటల వరకు బిహార్ లో 64.46 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. అత్యధికంగా బెగుసరాయ్ నియోజకవర్గంలో 67.32 శాతం పోలింగ్ నమోదైంది. బిహార్ లో అగ్రనాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో సీఎం నితీశ్ కుమార్, డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరీ, ఆర్జేడీ పార్టీ లాలూ యాదవ్, తేజస్వి యాదవ్, ఎల్జేపీ నేత చిరాగ్ పాశ్వాన్.. తదితరులు ఉన్నారు. సీఎం నితీశ్ కుమార్ భక్తియార్ పూర్ లో ఓటువేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. అయితే సేఫ్టీ దృష్ట్యా 5 నియోజకవర్గాల్లో 5 గంటలకే పోలింగ్ పూర్తయింది. బిహార్ డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. లఖిసరాయ్ లో ఓటు హక్కు వినియోగించుకుని వెళ్తున్న ఆయన కాన్వాయ్ పై కొందరు ప్రతిపక్షనేతలు రాళ్లు రువ్వారు. చెప్పులు, ఆవు పేడ విసిరారు. అంతటితో ఆగకుండా ఓ పోలింగ్ బూత్ ను సైతం స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని డిప్యూటీ సీఎం సిన్హా ఆరోపించారు

**టాప్ న్యూస్**

### అసెంబ్లీకి రాని కేసీఆర్.. రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తాడు



- మొదటి టర్మ్ లో కాళేశ్వరం పేరిట దోపిడీ రెండో టర్మ్ లో ధరణి పేరిట దోపిడి
- కల్వకుంట్ల కుటుంబంలో దోచుకున్న సొమ్ము పంచుకునే వాటాల పంచాయతీ నడుస్తుంది
- రహమత్ నగర్ డివిజన్ ఇంటింటి ప్రచారంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

02

### డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలం



- మంత్రి తుమ్మల విమర్శలు
- రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి ఆగలేదన్న తుమ్మల

02

### యువతకు డేటా మత్తు



- మీకు ఉద్యోగాలు కావాలా? ఇన్‌స్టాగ్రామ్ కావాలా?
- బీహార్‌లో రాహుల్ గాంధీ

02



### రష్మిక-విజయ్ పెళ్లి.. డేట్, వేదిక ఫిక్స్
#### నెట్టింట హల్ చల్

**మహా :** రష్మిక విజయ్ పెళ్లిపై అప్పుడే చర్చ మొదలైంది. వీరిద్దరు పెళ్లి ఎక్కడ చేసుకుంటారు? సింపుల్‌గానా?..డెస్టినేషన్ వెడ్డింగా? అని సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తోంది. కొందరైతే పెళ్లి వేదికను కూడా ప్రకటించేశారు. అంతే కాదండోయ్ తేదీ, ముహూర్తం కూడా ఖరారు చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ జంట ఒక్కనున్నారని నెట్టింట పోస్ట్ వైరలవుతోంది. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని కోట ఈ గ్రాండ్ వెడ్డింగ్‌కు వేదిక కానుందన్న వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది.

వివరాలు 3లో

### నేటి కేబినెట్ సమావేశం వాయిదా
#### ఈనెల 12కు వాయిదా వేసిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, మహా:** నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఈనెల 12న మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్లు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.



# క్లైమాక్స్
## చక్రం తిప్పుతున్న సీఎం రేవంత్

- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య బిగ్ ఫైట్
- కీలకంగా మైనారిటీ ఓటుబ్యాంకు
- ఫామ్ హౌజ్ నుండి.. కేసీఆర్ సమీక్షలు
- త్రయాంగిల్ పై కమలం ఆశలు
- జోరుగా బెట్టింగ్ లు.. వందల కోట్ల వ్యాపారం
- ముందస్తు పంపిణీలు షురూ

**హైదరాబాద్, మహా:** ప్రచార ఘట్టం క్లైమాక్స్ కు చేరగా, తెరవెనుక మంత్రాంగంలో కీలకనేతలంతా నిమగ్నమయ్యారు. జూబ్లీహిల్స్ బైపోల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఓ వైపు సిట్టింగ్ సీటును కాపాడుకునేందుకు బీఆర్ఎస్, హైదరాబాద్ లో పట్టు తిరిగి సాధించడంతో పాటు బీఆర్ఎస్ రాత మారలేదని చెప్పేందుకు కాంగ్రెస్ ఈ బైపోల్ ను అస్త్రంగా చేసుకుంటోంది. ఫలితంగా హోరాహోరీ పోరు సాగుతోంది.

మిగతా 2లో

### జూబ్లీహిల్స్‌లో గెలుపు మనదే
02

### జోరుగా బెట్టింగ్‌లు



జూబ్లీహిల్స్ పై జోరుగా బెట్టింగ్ లు జరుగుతున్నాయి. ప్రధానంగా జూబ్లీహిల్స్ ఓటింగ్ పై తెలంగాణ కంటే ఏపీలోని విజయవాడ, గుంటూరు కేంద్రాలుగా వందలకోట్ల బెట్టింగ్ లు జరుగుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల గెలుపుపై, మెజారిటీలపై ఎక్కువగా బెట్టింగ్ లు జరుగుతున్నాయి. స్లమ్ ఏరియాలు ఎక్కువగా ఉండడంతో ఆఖరి మంత్రాంగం, వ్యవహారమే కీలకమవుతుందన్న చర్చ ఉంది. ఇప్పటికే 500కోట్లకు పైగా బెట్టింగ్ లు జరిగినట్లు తెలుస్తోంది. బెట్టింగ్ లకు హైప్ కోసమే ఫేక్ సర్వేలను బెట్టింగ్ రాయుళ్ళే ప్రచారంలో ఉంచుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. గ్రౌండ్ కు విరుద్ధంగా ఓ పార్టీ గెలుస్తుందని హైప్ క్రియేట్ చేసి, డబ్బు పెట్టించి.. మరో పార్టీ గెలిస్తే డబ్బు కొట్టేయడమే లక్ష్యంగా కొత్తరకం బిజినెస్ జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణం!
### నా కొడుకు మృతి ఆయన సమాధానం చెప్పాలి
#### దివంగత నేత మాగంటి గోపీనాథ్ తల్లి సంచలన ఆరోపణ



**హైదరాబాద్, మహా:** జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే దివంగత నేత మాగంటి గోపినాథ్ తల్లి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెనుదుమారంగా మారాయి. గురువారం మాగంటి గోపినాథ్ తల్లి మాట్లాడుతూ.. అసలు తన కొడుకు ఎలా , ఎందుకు చనిపోయాడో కూడా తమకు తెలీదన్నారు. తన కొడుకు ఆస్పత్రిలో మూడు రోజులు ఐసీయూలో ఉన్నాడని ఇతరులు చెప్తే తెలిసిందన్నారు. అంతేకాకుండా.. ఆస్పత్రికి వెళ్తే కన్న తల్లి అయిన తనను కొడుకు వద్దకు వెళ్లనీయకుండా సిబ్బంది అడ్డుకున్నారన్నారు. ఎన్నిమార్లు ప్రాధేయ పడిన కూడా వెళ్లనీయలేదన్నారు. ఒకసారి కేటీఆర్ కన్పిస్తే ఆయన దగ్గరకు పరుగెత్తుకుంటూ వెళ్లి తన కొడుకును చూడనియ్యటంలేదని చెప్తే కనీసం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేటీఆర్ వచ్చి వెళ్లాక ఆయన చనిపోయాడని ప్రకటించడం వెనుక ఏంజరిగిందో కేటీఆర్ మాత్రమే చెప్పాలని మాగంటి గోపినాథ్ తల్లి డిమాండ్ చేశారు. నా కొడుకు చనిపోయేటప్పుడు అతనికి 63 తనకు 92 ఏళ్లని.. మూడు రోజులుగా తన కొడుకు చూపు కోసం పరితపించిన కూడా తనను లోనికి రానివ్వలేదని మాగంటి గోపినాథ్ తల్లి షాకింగ్ విషయాల్ని వెల్లడించింది. కేటీఆర్ నాకు సమాధానం చెప్పాలీ, 90 ఏళ్ల వయసులో నా కడుపు కోతకు కరణం కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ హాస్పిటల్ కి వచ్చినప్పుడు అడిగినా " ఒక్క సారి గోపీని చూపించండి అని " పెద్ద దాన్ని అని చూడకుండా మొహం మీద డోర్ వేసి వెళ్ళిపోయాడన్నారు.

మిగతా 2లో

## వందేమాతరానికి 150 ఏళ్లు..!
### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- నేటి ఉదయం పది గంటలకు రాష్ట్రవ్యాప్తంగా గీతం ఆలాపన
- అన్ని స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలలో తప్పనిసరి
- దేశవ్యాప్తంగా ఐక్యత, దేశభక్తి ప్రతీకగా కేంద్రం పిలుపు



**ఖమ్మం బ్యూరో, మహా:** దేశభక్తిని, జాతీయ ఐక్యతను ప్రతిబింబించే "వందేమాతరం" గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన వేళ, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, కలెక్టరేట్లలో నేటి ఉదయం పది గంటలకు వందేమాతరం

మిగతా 2లో

### బీజేపీది హిందూత్వ ఎజండాయే



- జూబ్లీహిల్స్ వెనుకబాటుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లే కారణం
- మీట్ ది ప్రెస్ లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

02

### పాతబస్తీ మెట్రో రైలు నిర్మాణంపై హైకోర్టు విచారణ



- వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశం
- పాతబస్తీ అభివృద్ధిని అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేశారన్న ప్రభుత్వం
- విచారణను 18 వ తేదీకి వాయిదా వేసిన కోర్టు

03



### 4 కోట్ల భూమి సర్కార్‌కు ఇచ్చిన కోదండరెడ్డి

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రైతు కమిషన్ చైర్మన్
- కోట్ల విలువ భూమిని ప్రభుత్వానికి అప్పగించడంపై మంత్రి ప్రశంసలు

వివరాలు 5లో

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,22,570 |
| 22 క్యారెట్ | 1,12,350 |
| సిల్వర్ (కేజీ) | 1,51,500 |


## ముస్లిం టోపీ పెట్టుకొనే పరిస్థితి వస్తే
# తల నరుక్కుంటా...
### కాంగ్రెస్ నేతలు టోపీలు పెట్టుకుని పాకిస్తాన్‌ను జోకుతున్నారు
### కవిత.. మీ నాన్న జాగ్రత్త!

- కేటీఆర్‌కు వావి వరసల్లేవు.. నువ్వే చూసుకో
- చిన్నా, పెద్దా, ముసలి ముతక అనే తేడా లేదు
- గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణమని వారి తల్లే చెప్పిన మాట
- దానిపై రేవంత్‌కు దమ్ముంటే గోపీనాథ్ చావుపై విచారణ జరిపించాలి
- బీజేపీ బోరబండ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** ఎన్నికలు రాగానే ముస్లింల టోపీ పెట్టుకోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటు అయిపోయిందని, ఎక్కడ ఎన్నికలు వచ్చినా ముస్లిం టోపీ పెట్టుకోవడం, పాకిస్తాన్‌ను పొగడటం వంటివి చేస్తారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన బోరబండ సభలో ఆయన మాట్లాడారు. టోపీ పెట్టుకునే రోజు వస్తే తల నరుక్కుంటా అని హాట్ కామెంట్స్ చేశారు.

మిగతా 2లో



# క్లైమాక్స్

(మొదటిపేజీ తరువాయి)

ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న మైనారిటీ ఓటు బ్యాంకును కైవసం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు వ్యూహప్రతివ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం చేయగా, బీఆర్ఎస్ ప్రచారభారాన్ని కేటీఆర్ మోశారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ దుమ్మురేపగా, తెరవెనుక మంత్రాంగంలో కాంగ్రెస్ దూకుడుమీదుంది. ఓ వైపు పొంగులేటి, మరోవైపు వివేక్ గట్టిగా శ్రమిస్తుండగా, మొత్తం కేబినెట్ అంతా జూబ్లీహిల్స్ బైపోల్ లోనే నిమగ్నమైంది. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఆశలకు చెక్ పెట్టేందుకు ఈ బైపోల్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకోగా, మంత్రులు ఉత్తమ్, పొన్నం, తుమ్మల, శ్రీధర్ బాబు, జూపల్లి సహా కీలకనేతలంతా గ్రౌండ్ లో కనబడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ వేదికగా ఆఖరి మంత్రాంగం నడుపుతుండగా, ఫామ్ హౌజ్ నుండే కేసీఆర్ వ్యూహరచన చేస్తూ కేటీఆర్, హరీష్, బీఆర్ఎస్ నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. బీజేపీ సీరియస్ గా ఫోకస్ చేయకపోవడం ఎవరికి లాభిస్తుందో చూడాలి. ఆఖర్లో కేంద్రమంత్రి బండి సంజయ్ రంగంలోకి బిజెపి తరుపున ప్రచారాన్ని వేడెక్కించారు.

**ఇవే కీలకం**

మైనారిటీ ఓటు బ్యాంకు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీలిపోతున్నది. ఈ రెండుపార్టీల్లో ఎవరివైపు మొగ్గితే వారికే విజయం దక్కవచ్చన్న చర్చ ఉంది. పోటీ మాత్రం తీవ్రంగా ఉందన్న వాతావరణం ఉంది. ఆఖరి మంత్రాంగంలో ఎవరు ముందంజలో నిలుస్తారో, ఓటరును సంత్రుప్తి పరుస్తారో వారిదే విజయమన్న విశ్లేషణలున్నాయి. ఎంఐఎం మద్దతు కాంగ్రెస్ కు కలిసివచ్చే అవకాశం ఉండగా, బీఆర్ఎస్ కూడా ప్రచారం గట్టిగా కొనసాగించింది. సీఎం రేవంత్ చొరవతో కమ్మసంఘాలు నవీన్ యాదవ్ కు మద్దతు ప్రకటించాయి. 30వేల మెజారిటీ ఖాయమని సీఎం రేవంత్ ధీమా వ్యక్తం చేస్తూ ప్రచారంలో చెప్పారు. ఇది కాంగ్రెస్ సిట్టింగ్ సీటు కాదు. అయినా ఈ విజయం కాంగ్రెస్ కు , ముఖ్యమంత్రికి ఎంతో కీలకం. ఈ స్థానంలో కాంగ్రెస్ గెలిస్తే సీఎం మరింత పటిష్టం కావడంతో పాటు స్థానిక ఎన్నికల్లోనూ ఎదురుండదు ప్రచారం హోరెత్తించిన బిఆర్ఎస్ ఇది గెలిస్తే కారు రోడ్డెక్కుతుందన్న అంచనాలో ఉంది.

### ముందస్తు పంపిణీ షురూ

**ఆఖర్లో ఇబ్బందవుతుందని భావించి.. ఓ రాజకీయపార్టీ తరుపున నేతలు ముందస్తు పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఓటుకు వేయి రూపాయల చొప్పున సదరు పార్టీ పంచుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనితో మిగతా రాజకీయపార్టీలు అలర్ట్ అయ్యాయి. ఇక్కడ 4లక్షల మంది ఓటర్లుండగా, 50 నుండి 70 శాతం మంది ఓటర్లకు పంచేలా రాజకీయ పార్టీలు ప్లాన్ చేసుకున్నట్లు ప్రచారముంది.**

# బీజేపీది హిందూత్వ ఎజండాయే

## జూబ్లీహిల్స్ వెనుకబాటుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లే కారణం

## మీట్ ది ప్రెస్ లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, మహా :** గ్రామాలలో జరిగినంత అభివృద్ధి కూడా జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో జరగలేదని, ఈ వెనుకబాటుకు కారణం గత 10 ఏళ్ళ బీఆర్ఎస్ పాలనే కారణమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పేరుకే జూబ్లిహిల్స్ స్పన్నులు ఉండే నియోజకవర్గమైనా ఎక్కువ శాతం పేదలు, మధ్యతరగతి ప్రజలున్నారన్నారు. గురువారం జరిగిన మీట్ ది ప్రెస్ లో మాట్లాడిన కిషన్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. నియోజకవర్గంలో ఓటమి తప్పదని నిర్ధారణకు వచ్చిన అధికార కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదరించడం, మేం లేకపోతే మీరుండరన్నట్లుగా మాట్లాడటం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని, అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. వాటిని మరిచిపోయినట్లు నటిస్తున్న కాంగ్రెస్ నేతలు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటున్న సీఎం మరి హిందువులు ఇజ్జత్ కాదా చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? అని ప్రశ్నించారు. ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదని నిలదీశారు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక గాంధీ భవన్ లోనో, ఏఐసీసీ కార్యాలయంలోనో దజరగలేదని, మజ్లిస్ పార్టీ హెడ్ క్వార్టర్ దారుస్సలాంలో జరిగిందన్నారు. నాడు హిందువులను బీఆర్ఎస్ చులకన చేసి చూసింది, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పంథలో వెళ్తుందని మండిపడ్డారు. ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో హిందూత్వ నినాదంతోనే ఓట్లు అడుగుతున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సర్వేలేవీ శాస్త్రీయంగా జరగడం లేదని, అందుకే వాటిని బీజేపీ విశ్వసించడం లేదన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు.

**జూబ్లీహిల్స్ ఎన్నికలు రెఫరెండమా?**

అలాంటిది ఏమిలేదు. గత శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 8 సీట్లు మాత్రమే గెలిచింది ఫలితాలను లోతుగా పరిశీలిస్తే 58 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాకు లీడింగ్ వచ్చింది. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా 8 సీట్లు గెలిచాం. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలో కూడా దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో గెలిచి, బీజేపీ బలమైన పునాది వేసింది. ఉద్యమం సాగుతున్న సమయంలో మహబూబ్‌నగర్ లాంటి సీటును కూడా గెలుచుకోవడం మా పట్ల ప్రజల విశ్వాసానికి నిదర్శనం.

**స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అభివృద్ధి ఎంతవరకు వచ్చింది**

తెలంగాణలో అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. వరంగల్, కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు సంబంధించిన 80 శాతం పనులు పూర్తి అయ్యాయి. కలెక్టర్ల ద్వారా నిరంతరం రివ్యూలు జరుగుతున్నాయి. ఇక రైతుల విషయానికొస్తే, పత్తి కొనుగోళ్లను కేంద్ర ప్రభుత్వం సీసీఐ ద్వారా చేపడుతోంది. అయితే, రైతులు కొనుగోలు సమయంలో 12 శాతం కంటే ఎక్కువ తేమ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉంది."

**రేవంత్ రెడ్డి విమర్శలపై మీ స్పందన**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పార్టీ చూపిస్తున్న చిత్తశుద్ధిని వారు గమనిస్తున్నారు. అందుకే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఉపఎన్నికలో ఇక్కడ విజయం సాధించడం ఖాయం.

**కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ ఏమైంది**

"కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రస్తుతం హైకోర్టులో వాదనలు నడుస్తున్నాయి. మేడిగడ్డ కుంగడంపై కేంద్రం నివేదికలను పరిశీలిస్తోంది. ఇవన్నీ ఒక వైపు జరుగుతుంటే, ఢిల్లీ స్థాయిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. కేటీఆర్ కూడా ఈ విషయాన్ని పరోక్షంగా చెప్పకనే చెప్పారు. అందుకే, రాహుల్ గాంధీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను అరెస్టు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి అనుమతి ఇవ్వడం లేదు. ఈ రెండు పార్టీల మధ్య అంతర్గతంగా ఒప్పందం జరిగింది అనడానికి ఇదే స్పష్టమైన నిదర్శనం."

**ప్రతిపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలపై మీ స్పందన ఏంటి?**

"రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీల విమర్శలు సహజమే. కానీ, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ గతంలో సైనికులనే అవమానించిన చరిత్ర ఉంది. అలాంటి చరిత్ర ఉన్న రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ వంటి వ్యక్తులు దేశభక్తికి, అభివృద్ధికి కట్టుబడిన బీజేపీపై విమర్శలు చేయడంలో ఆశ్చర్యం ఏముంది? వారికి ఆ నైతిక హక్కు లేదు."

**చేవెళ్ల రోడ్డు ప్రమాదాలపై కేంద్రం బాధ్యతారాహిత్యం ఉందా?**

"చేవెళ్ల రోడ్డు ప్రాజెక్టు ఆలస్యంపై కేంద్రంపై బాధ్యతారహిత్యం అనే ఆరోపణ తప్పు. భూ సేకరణలో జరిగే ఆలస్యం వల్లనే చాలా ప్రాజెక్టులు ఆలస్యం అవుతుంటాయి. దీనిపై అధికారులతో రివ్యూ చేస్తాం. ఈ రహదారిని గ్రీన్ ఫీల్డ్ హైవేగా నిర్మించాలని చూస్తున్నాం."

**బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనా?**

"ఇది పూర్తిగా అవాస్తవం. కేటీఆర్ మాట్లాడుతున్న మాటల్లోనే తెలుస్తోంది, ఎవరు ఎవరితో ఒక్కటో! కాంగ్రెస్, బీఆర్ఎస్ గతంలో కలిసి పని చేశాయి. ఈ మధ్య జరిగిన అనేక పరిణామాలు గమనిస్తే, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ఢిల్లీ స్థాయిలో అవగాహన కుదిరిందని స్పష్టమవుతోంది. అయితే, బీఆర్ఎస్, బీజేపీ ఎప్పటికీ కలవవు."

**రాష్ట్రంలోని మైనింగ్ అంతా బీజేపీ నేతల చేతిలో ఉందనే ఆరోపణలు?**

"రాష్ట్రంలో మైనింగ్ వ్యవహారాలన్నీ రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం కేవలం మైనింగ్‌కు సంబంధించిన పాలసీలను మాత్రమే రూపొందిస్తుంది. బొగ్గు గనులు మాత్రమే కేంద్రం అధీనంలో ఉంటాయి, అవి కూడా సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడుతాయి. ఈ ఆరోపణలు నిరాధారమైనవి."

**42 శాతం బీసీ రిజర్వేషన్లపై మీ అభిప్రాయం?**

"రిజర్వేషన్ల బిల్లును మేము అసెంబ్లీలో సమర్థించాం. కానీ, రాష్ట్రంలోని 56 శాతం ఉన్న బీసీలకు ప్రభుత్వం 32 శాతం మాత్రమే కేటాయించింది. మిగతా రిజర్వేషన్‌ను ముస్లింలకు కేటాయించినట్లుగా స్పష్టమవుతోంది. ఇది సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న అంశం. హైకోర్టు, సుప్రీంకోర్టులు కూడా ఈ విధానాన్ని అంగీకరించలేదు."

**జూబ్లీహిల్స్‌లో టీడీపీ మద్దతు మీకు ఉందా?**

"చంద్రబాబు నాయుడు బీజేపీకి మద్దతు ఇవ్వాలని తెలంగాణ నేతలకు స్పష్టంగా చెప్పారు. దానికి అనుగుణంగానే, టీడీపీకి చెందిన కొంతమంది నేతలు కూడా మాకు మద్దతు ఇస్తున్నారు."

**కాంగ్రెస్, బీఆర్ఎస్ మత రాజకీయాలపై మీరేమంటారు?**

"కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా మత రాజకీయాలకు పాల్పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ నేతను అరువు తెచ్చుకుని పోటీ చేయిస్తోంది. ఎంఐఎం నాయకులు కాంగ్రెస్ కోసం ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం కేవలం ఒక వర్గం ఓట్ల కోసం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారు. గతంలో ఓవైసీతో దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు మజ్లిస్ ఆడిందే ఆటగా మారింది. మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఈ మూడు పార్టీలు కుటుంబ పార్టీలే. పాతబస్తీ ఏరియాలో మజ్లిస్ నేతలు ప్రభుత్వ అధికారులపై ప్రజలను ఉసిగొల్పడం పరిపాటిగా మారింది.

# జూబ్లీహిల్స్‌లో గెలుపు మనదే

## కాంగ్రెస్‌కు సానుకూల వాతావరణం

- టైం లేదు ప్రచారంలో మరింత దూకుడు పెంచాలి
- ఏ నిర్లక్ష్యం కూడా వద్దు.. పార్టీ నేతలు కలిసికట్టుగా పని చేయాలి
- బీఆర్ఎస్ ఫేక్ ప్రచారాన్ని తిప్పికొడుతూ.. స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వాలి
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలి
- సమీక్షా సమావేశంలో మంత్రులకు సీఎం రేవంత్ కీలక సూచనలు

**హైదరాబాద్, మహా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అలాగే ఉప ఎన్నికలో విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి ధీమా వ్యక్తం చేశారు. బైపోల్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ, క్యాంప్‌ను పటిష్టం చేయడానికి ఆయన మంత్రులు, కీలక నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, అలాగే పలువురు మంత్రులు హాజరయ్యారు. గెలుపు తమదేనని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పట్ల సానుకూల వాతావరణం ఉందని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా మిగిలిన మూడు రోజుల్లో ఎన్నికల ప్రచారాన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల బరిలో బీఆర్ఎస్ అనుసరిస్తున్న వ్యూహాలపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ప్రతిరోజూ సోషల్ మీడియాలో ఫేక్ సర్వేలను విడుదల చేస్తూ ప్రజలను, ఓటర్లను గందరగోళానికి గురిచేయడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆయన మండిపడ్డారు.

**పోల్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం..**

ఈ తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టేలా ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని, వాస్తవాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నాయకత్వానికి సీఎం సూచించారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. గెలుపు అంచనా వేయడంతో పాటు, పోలింగ్ రోజు నిర్వహణపైనా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉప ఎన్నికలో విజయం సాధించాలంటే పోల్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం అని ఆయన నొక్కి చెప్పారు. పోలింగ్ బూత్‌ల స్థాయిలో సమన్వయం, ఓటర్లను పోలింగ్ కేంద్రాల వరకు తీసుకురావడం, ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడం వంటి అంశాలపై మంత్రులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.

**జూబ్లీహిల్స్ అభివృద్ధికి చేయబోయే కృషిని..**

నియోజకవర్గంలోని ప్రతి ఓటరును కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి, పార్టీ అభ్యర్థి పట్టుదల గురించి అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. సమావేశంలో అంతర్గత సర్వేల నివేదికలను సైతం సీఎం సమీక్షించినట్లు సమాచారం. గెలుపు అవకాశాలు బలంగా ఉన్న ప్రాంతాలు, మెరుగుపడాల్సిన చోట్ల దృష్టి సారించేందుకు మంత్రులకు డివిజన్ల వారీగా ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వపరంగా జూబ్లీహిల్స్ అభివృద్ధికి చేయబోయే కృషిని, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జూబ్లీహిల్స్‌ను కైవసం చేసుకోవాలనే స్పష్టమైన లక్ష్యంతో నాయకులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు.

# డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలం

- మంత్రి తుమ్మల విమర్శలు
- రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి ఆగలేదన్న తుమ్మల

**జూబ్లీహిల్స్, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పెరిగిన డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలమంటూ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేస్తున్న 'బాకీ కార్డు' ప్రచారాన్ని తిప్పికొడుతూ, బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలు, రాష్ట్రంపై పెట్టిన లక్షల కోట్ల అప్పుల సంగతేంటని నిలదీశారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం తుమ్మల మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత 20 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రేవంత్ రెడ్డి పాలన కారణంగా పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి వెళ్లిపోతున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తుమ్మల తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, రోజూ ఎందరో పారిశ్రామికవేత్తలు కొత్త పెట్టుబడులతో తెలంగాణకు వస్తున్నారని స్పష్టం చేశారు.

# వందేమాతరానికి 150 ఏళ్లు..!

(మొదటిపేజీ తరువాయి)

గీతం ఆలాపన జరపాలని కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు రేపు తెల్లవారుజామున నుంచే విద్యాసంస్థలు, ప్రభుత్వ సంస్థలు దేశభక్తి శోభతో మార్మోగనున్నాయి.

**కేంద్రం నుంచి రాష్ట్రాలకు స్పష్టమైన మార్గదర్శకాలు**

వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ గీతానికి గౌరవం తెలిపేలా కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు ఉత్తర్వులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఒకే సమయానికి ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతం ఆలాపన జరపాలని, ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని మరింత బలపరిచేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని కేంద్రం సూచించింది. దీనికి స్పందనగా తెలంగాణ ప్రభుత్వం వెంటనే చర్యలు ప్రారంభించింది.

**స్కూళ్లు, కార్యాలయాలు సిద్ధం**

రాష్ట్ర విద్యాశాఖ తాజా సర్క్యులర్ ప్రకారం, ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, మోడల్ స్కూళ్లు, జూనియర్ కళాశాలలు అన్నీ రేపు ఉదయం పది గంటలకు వందేమాతరం గీతాన్ని ఆలపించాలి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దేశభక్తి గీతం పాడుతూ జాతీయతకు అంకితం అవుతారు. ఇప్పటికే పాఠశాలల్లో దీనికి సంబంధించిన ప్రాక్టీసులు జరుగుతున్నాయి. విద్యార్థుల్లో దేశభక్తి స్ఫూర్తి వెల్లివిరుస్తోంది.

**కలెక్టరేట్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా గీతం**

రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్లు, మండల కార్యాలయాలు, మున్సిపల్ ఆఫీసులు, పంచాయతీ కార్యాలయాల్లో కూడా రేపు ఉదయం వందేమాతరం గీతం ఆలపన తప్పనిసరి అని ప్రభుత్వం స్పష్టం చేసింది. జిల్లా కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించింది. అధికారులతో పాటు సిబ్బంది అందరూ ఒకే సమయంలో గీతం పాడి దేశానికి తమ కృతజ్ఞతను తెలియజేయనున్నారు.

**ప్రజలందరూ పాల్గొనాలి**

దేశంలోని ప్రతి పౌరుడు ఈ మహోత్సవంలో భాగస్వాములు కావాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. వందేమాతరం కేవలం గీతం కాదు. అది మన మాతృభూమికి ప్రతీక, దేశభక్తి చిహ్నం. దేశ ప్రజలందరూ ఉదయం పది గంటలకు ఎక్కడ ఉన్నా, ఆ క్షణంలో నిలబడి గీతం పాడాలని కేంద్రం పిలుపునిచ్చింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సామాన్య పౌరులందరూ ఈ గీతం ద్వారా భారత తల్లికి వందనం చేయనున్నారు.

**జాతీయతకు ఆది ప్రతీక**

బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం 1875లో వెలువడింది. 1905లో బంగభంగోద్యమ సమయంలో ఈ గీతం దేశభక్తి ఉద్యమాలకు నాంది పలికింది. ఈ గీతం ద్వారా స్వాతంత్ర్య సమరయోధులు మాతృభూమిని ఆరాధిస్తూ పోరాట పిలుపునిచ్చారు. ఈ గీతం నేటికీ భారతదేశ ప్రజలలో దేశభక్తి జ్వాలలు రగిలిస్తోంది.

**సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ గీతం చరిత్ర ప్రదర్శనలు**

నేడు పాఠశాలల్లో విద్యార్థుల చేత గీతం నేపథ్యంపై చిన్ననాటి కథలు, వందేమాతరం చరిత్రపై వ్యాసరచన పోటీలు, చిత్రకళ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరగనున్నాయి. చరిత్రలో గీతం స్థానం, దేశభక్తి ఉద్యమంలో దాని పాత్రను విద్యార్థులు గుర్తుచేసుకుంటారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు వందేమాతరం స్ఫూర్తి వివరించనున్నారు.

## ముస్లిం టోపీ పెట్టుకొనే పరిస్థితి వస్తే

# తల నరుక్కుంటా...



(మొదటిపేజీ తరువాయి)

తాను హిందువునని, టోపీ పెట్టి, దొంగ నమాజ్ చేసి ఇతర మతాలను కించపర్చనన్నారు. దివంగత మాగంటి గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణమని, గోపీనాథ్ తల్లి చెప్పిన మాట ఇదని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే గోపీనాథ్ చావుపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ కు వావి వరసల్లేవు.... చిన్నా పెద్దా ముసలి ముతక అనే తేడా లేనే లేదని సంచలన ఆరోపణలు చేశారు. ఆయన సీఎం పదవి కోసం ఏమైనా చేసే రకమన్నారు. కవిత.. మీ తండ్రి వద్దకు పోయి అప్పుడప్పుడు బాగోగులు చూసుకో అంటూ సూచించారు. రాష్ట్రంలో ఏనుగులు తినేటోడు పోయి పీనుగలు పీక్క తినేటోడు వచ్చిండన్నారు.

**ఓవైసీ చెప్పినా పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లు..**

ఎంఐఎం నాయకులు చైన్ స్నాచర్స్ వాళ్లతో జాగ్రత్త అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు బండి సంజయ్. పొరపాటున కాంగ్రెసోళ్లు గెలిస్తే ఆడవాళ్ల మెడలో ఉన్న మంగళ సూత్రం కూడా గుంజుకుపోతారు జాగ్రత్త అంటూ వ్యాఖ్యానించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగితే రూ.9 వేల కోట్లపైనే సీబీఐ విచారణ ఎందుకు కోరినట్లు? అని ప్రశ్నించారు. రూ.లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా అంటూ కాంగ్రెస్ ను నిలదీశారు. లక్ష ఓట్ల కోసం ఓవైసీ సంకుతున్న కాంగ్రెస్ అని అన్నారు. రావు వచ్చినా, రెడ్డి వచ్చినా మేం చెప్పినట్లు వినాల్సిందేనని ఓవైసీ చెప్పినా పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లని ఫైర్ అయ్యారు. టోపీ పెట్టుకున్న రేవంత్ రెడ్డి ని చూస్తే సినిమా యాక్టర్ వేణుమాధవ్ గుర్తుకొచ్చిండు. అజహరుద్దీన్ చేత వక్రతుండ అని గణేష్ మంత్రం చదవించే దమ్ముందా?. ఓవైసీ సోదరులను భాగ్యలక్ష్మీ టెంపుల్‌కు తీసుకుపోయి బొట్టు పెట్టించి అమ్మవారి పాట పాడించే దమ్ముందా? అంటూ ప్రశ్నించారు. జూబ్లిహిల్స్ హిందువులారా... 70 శాతం ఓట్ల సత్తా ఏందో చూపించండని బండి సంజయ్ పిలుపినిచ్చారు.

# గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణం!



(మొదటిపేజీ తరువాయి)

అయితే సునీత తరపు లాయర్ మాత్రం.. మాగంటి గోపీనాథ్ భార్య సునీతేనని అన్ని రికార్డుల్లోఉందని స్పష్టం చేశారు. పిల్లల పేర్లు కూడా లీగల్ గా రికార్డుల్లో ఉన్నాయన్నారు. తహశీల్దార్ నవంబర్ 25న తదుపరి విచారణ నిర్వహిస్తారు. ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇష్యూ పెండింగ్‌లో ఉంటుంది.

**మనవడికి న్యాయం చేయాలి..: గోపీనాథ్ తల్లి**

బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు బిగ్ షాక్ తగిలింది. ఫ్యామిలీ సర్టిఫికేట్ ఇవ్వడంపై మాగంటి గోపీనాథ్ మొదటి భార్య మాలినీ దేవి అభ్యంతరం తెలిపింది. ఈ అంశంపై శేరిలింగంపల్లి తహసీల్దార్ చేపట్టిన విచారణకు ఆమె హాజరయ్యారు. ఈ విచారణకు గోపీనాథ్ తల్లి మహానంద కుమారి కూడా హాజరయ్యారు. తన మనవడు ప్రద్యుమ్నకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసింది. మాలినీ దేవి, గోపినాథ్ కు పెళ్లి తానే చేశానని చెప్పుకొచ్చింది. ఇందుకు అనేక సాక్ష్యాలు ఉన్నాయని వెల్లడించింది. తన కొడుకు చావుబతుకుల మధ్యలో ఉన్న సమయంలో కూడా తనను చూడనివ్వలేదని ఆరోపించింది. ఈ విషయం కేటీఆర్ కు చెప్పినా పట్టించుకోలేదని తెలిపింది. తన కుమారుడు గోపీనాథ్ మరణం కూడా ఓ మిస్టరీ అని అనుమానం వ్యక్తం చేసింది. మాగంటి గోపీనాథ్ మొదటి భార్య మాలినీ దేవి మాట్లాడుతూ.. తాను లీగల్‌గా వెళ్తామని వెల్లడించింది. మాగంటి సంతానం ప్రద్యుమ్న అని, ఇతనే తన వారసుడు అని, అతనికి అన్యాయం జరగకుండా చూస్తానని మాలినీ దేవి తెలిపింది. తన దగ్గర వందల ప్రూఫ్స్ ఉన్నాయని, కుటుంబ సపోర్ట్ అంతా కూడా ఉందని మాలినీ దేవి మీడియాకు వెల్లడించింది. ఇదిలా ఉంటే.. మాగంటి సునీతకు గోపీనాథ్ తరపు కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి మద్దతు లేదని తెలుస్తోంది. సునీత కుటుంబ సభ్యులతో వారు మాట్లాడడం లేదని సమాచారం. కనీసం పోటీ చేస్తున్న విషయం కూడా తనకు తెలియదని గోపీనాథ్ తల్లి మహానంద కుమారి తెలిపింది.


# అసెంబ్లీకి రాని కేసీఆర్..రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తాడు

## మొదటి టర్మ్ లో కాళేశ్వరం పేరిట దోపిడీ రెండో టర్మ్ లో ధరణి పేరిట దోపిడి

### కల్వకుంట్ల కుటుంబంలో దోచుకున్న సొమ్ము పంచుకునే వాటాల పంచాయతీ నడుస్తుంది

### రహమత్ నగర్ డివిజన్ ఇంటింటి ప్రచారంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అంటే సంక్షేమం,అభివృద్ధి అని, పేద ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకునే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని మంత్రి అన్నారు. బస్తీల్లో పేదలకు మంచి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పెద్ద మెజార్టీతో ఆశీర్వదించాలనీ, స్థానికంగా ఉన్న సమస్యలు అన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులందరం కలిసి సమష్టిగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఏళ్ల తరబడి పేరుకు పోయిన సమస్యలు పరిష్కారం చేసుకునేందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు దక్కిన గొప్ప అవకాశమన్నారు. ఒరిజినల్ సర్వేలు అన్ని కాంగ్రెస్ గెలుస్తుందని చెప్తున్నాయనీ, దీంతో బిఆర్ఎస్ నేతలు పూర్తి నైరాశ్యంతో మాట్లాడుతున్నారని ,వారి మోసపు మాటలు నమ్మొద్దని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ మహానగర సమగ్ర అభివృద్ధి జరిగిందనీ మంత్రి పునరుద్ఘాటించారు..ఇవాళ లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఉన్నారంటే దిగ్గజ కంపెనీలు హైదరాబాద్ వచ్చేలా అంకురార్పణ చేసిందే కాంగ్రెస్ అన్నారు. విశ్వ నగరంగా తీర్చి దిద్దేందుకు కాంగ్రెస్ హయాంలోనే ఎనలేని కృషి చేశామని, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం,ఔటర్ రింగ్ రోడ్డు,ఫార్మా,ఐటీ రంగాలకు ప్రోత్సాహం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. రక్షణ రంగానికి కూడా హైదరాబాద్ కీలక స్థావరం అన్నారు. ఇవన్నీ కేవలం కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడూ మాత్రమే జరిగాయని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నేతలు ఏమైనా అంటే ఫ్లై ఓవర్లు నిర్మించామని అంటున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన 14కి.మీ ఒక్క పి.వి ఎక్స్ ప్రెస్ వే ఫ్లై ఓవర్..50 ఫ్లై ఓవర్లతో సమానమన్నారు. బిఆర్ఎస్ నిర్మించిన చిన్న చిన్న ఏడు,ఎనిమిది ఫ్లై ఓవర్లకు పెద్ద ప్రచారం చేసుకుంటుందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ కు మణిహారం లాంటి ఔటర్ రింగ్ రోడ్డును నిర్మిస్తే..లక్ష కోట్ల విలువ గల ఓఆర్ఆర్ ను ఎన్నికల ముందు 7వేల కోట్లకు బిఆర్ఎస్ అమ్ముకున్నదనీ మండిపడ్డారు.



**అసెంబ్లీకే రాని కేసీఆర్..రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తాడు**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటమిని ముందే అంగీకరించి సెంటిమెంట్ కు,అబద్ధపు ప్రచారాలకు బిఆర్ఎస్ పార్టీ తెరలేపిందని మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. 10 ఏళ్లలో వాళ్ళు చేసిన అభివృద్ధి చెప్పుకోకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పై వ్యక్తిగత విమర్శలు పాల్పడుతూ పసలేని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. "కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నది 5 సంవత్సరాల కోసం మేము వచ్చి రెండేళ్ళు కూడా ఇంకా కాలే.. ఇంకా 3ఏళ్ల సమయం ఉన్నది. అయినా కేటీఆర్ 2ఏళ్లలో కేసీఆర్ వస్తాడు అని చెప్తున్నాడు.అసెంబ్లీకి రాని కేసీఆర్.. రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తాడు. ఈ 3ఏళ్లు..వచ్చే 5ఏళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నే అధికారంలో ఉంటుందని" మంత్రి కోమటి రెడ్డి తేల్చి చెప్పారు.

# యువతకు డేటా మత్తు

## మీకు ఉద్యోగాలు కావాలా? ఇన్‌స్టాగ్రామ్ కావాలా?
## బీహార్‌లో రాహుల్ గాంధీ

**మహా :** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, వారికి చౌకగా డేటా అందించి సోషల్ మీడియాకు బానిసలను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీన్ని '21వ శతాబ్దపు మత్తు'గా ఆయన అభివర్ణించారు. గురువారం బీహార్‌లోని పూర్ణియాలో జరిగిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "మీ ప్రధానమంత్రి ఇక్కడికి వచ్చి మీకు 21వ శతాబ్దపు మత్తును ఇచ్చారని చెప్పారు. గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని, ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది. యువత 24 గంటలూ రీల్స్ చూస్తూనే ఉన్నారు" అని అన్నారు. సభకు హాజరైన వారిని ఉద్దేశించి, "ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో మీ జేబుల్లోకి ఎంత డబ్బు వచ్చింది? మీకు ఉద్యోగాలు కావాలా? లేక ఇన్‌స్టాగ్రామ్ కావాలా?" అని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ భారత యువత ఉపాధిని లాక్కొని, దాన్ని చైనా యువతకు అప్పగించారని రాహుల్ ఆరోపించారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్ పై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. ఆయన "రిమోట్ కంట్రోల్" ప్రధాని మోదీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని" యువ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.

# పాతబస్తీ మెట్రో రైలు నిర్మాణంపై హైకోర్టు విచారణ

## వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశం

### పాతబస్తీ అభివృద్ధిని అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేశారన్న ప్రభుత్వం
### విచారణను 18 వ తేదీకి వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్, మహా :** పాతబస్తీ అభివృద్ధికి మెట్రో రైలు నిర్మాణం ఎంతో కీలకమని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు తెలియజేసింది. అయితే, నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. పాతబస్తీ మెట్రో నిర్మాణం విషయంలో దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో నిర్మాణాల వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని, పురావస్తు శాఖ అనుమతులు తీసుకోలేదని పిటిషన్ దాఖలైంది. చారిత్రక కట్టడాలకు సమీపంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు ఉన్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం తరపున ఏఏజీ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపించారు. పాతబస్తీ అభివృద్ధికి మెట్రో రైలు చాలా కీలకమని కోర్టుకు తెలిపారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు రెండో దశ మెట్రో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పాతబస్తీలో అభివృద్ధిని అడ్డుకోవడానికే ఈ పిటిషన్ దాఖలు చేశారని ఆయన అన్నారు. ఇరువైపుల వాదనలను విన్న న్యాయస్థానం నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని ప్రభుత్వానికి సూచించింది. నిర్దేశిత చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది.

# మీర్జాగూడ బస్సు ప్రమాదం బాధితులకు మహేందర్ రెడ్డి ఆపన్న హస్తం

- ఒక్కొక్కరికి రూ.20వేల స్వంతంగా ఆర్థిక సహాయం
- ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం : మహేందర్ రెడ్డి
- రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని పిలుపు



**చేవెళ్ల, మహా:** చేవెళ్ల మండలం మీర్జాగూడ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అప్పన్న హస్తం అందించారు. మీర్జాగూడ వద్ద మితిమీరిన వేగంతో తాండూరు ఆర్టీసి బస్సును కంకర ట్రిప్పర్ ఢీ కొన్న ఘటనలో 19 మంది మృతిచెందగా,మరో 21 మంది గాయాల పాలైన నేపథ్యంలో మహేందర్ రెడ్డి గురువారం తాండూరు లో పర్యటించి 13 మంది మృతుల బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీలోని సాహెల్,ఖాలీద్ లతో పాటు 02నెలల పాప కుటుంబానికి, వాల్మీకి కాలనీలో వెంకటమ్మ, విశ్వంభర (బృందావనం)కాలనీలో తబస్సుమ్, గౌతాపూర్ లోని ముస్కాన్ బేగం , పాత తాండూర్ లోని దస్తగిరి ఇళ్ళకు వెళ్ళి ప్రభుత్వం అందించిన రూ. 7 లక్షలకు అదనంగా తన స్వంత డబ్బులు ఒక్కొక్కరికి రూ. 20 వేల ఆర్థిక సహాయం చేశారు. అలాగే యాలాల మండలం పేర్కంపల్లి ఎల్లయ్య గౌడ్ కుటుంబం మరింత విషాదం నింపిన ముగ్గురు కుమార్తెల విషయంలో మహేందర్ రెడ్డి తీవ్ర మనస్తాపం కు గురైయ్యారు. ఎల్లయ్య గౌడ్ కుటుంబంతో పాటు లక్ష్మీ నారాయణకు గ్రామానికి చెందిన అకిలా,హాజీపూర్ కు చెందిన మృతులు బందెప్ప, లక్ష్మి దంపతుల కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. బందప్ప పిల్లలు అనాధలుగా కాకుండా తమ ట్రస్ట్ ద్వారా చదువులు ఇతర అంశాలకు ఆదుకుంటామని మహేందర్ రెడ్డి బాధాతప్త హృదయంతో హామీ ఇచ్చారు. అలాగే గాయపడిన తాండూర్ ప్రాంతానికి చెందిన ఏడుగురి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. ఇంకనూ ప్రభుత్వపరంగా మృతి చెందిన, గాయపడిన కుటుంబాలకు అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామని మహేందర్ రెడ్డి వెల్లడించారు. బాదిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయిస్తామని తబస్సుమ్ కుటుంబికుల వద్ద వివరించారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా తాండూరు ప్రజలకు ఉంటాయన్నారు. గాయడడిన వారందరికీ చేవెళ్ల లోని తన ఆస్పత్రిలో మంచి వైద్యం అందిస్తున్నట్లు మహేందర్ రెడ్డి వివరించారు.

**మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు: మహేందర్ రెడ్డి**

రోడ్డు ప్రమాదాలు చాలా మటుకు మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయని మహేందర్ రెడ్డి తెలిపారు. మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గతంలో ఆలూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ఇలాంటి ప్రమాదాలన్నీ డ్రైవర్ల నిర్లక్ష్యం, మితిమీరిన వేగం, విశ్రాంతి లేకుండా విధులను నిర్వహించడం, లారీల ఓవర్ లోడింగ్ తదితరులతో చోటు చేసుకుంటున్నాయని మహేందర్ రెడ్డి చెప్పారు. పోలీస్ అకాడమీ మన్నెగూడ రోడ్డు గ్రీన్ ట్రిబ్యునల్ లో ఇచ్చి వలె సమస్య పరిష్కారమై పనులు ప్రారంభమైన నేపథ్యంలోనే ప్రమాదం చోటు చేస్తుందని ఇది అత్యంత బాధాకరమని మహేందర్ రెడ్డి వాపోయారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించమని అన్నారు. వికారాబాద్ తాండూర్ రోడ్డుకు సైతం తాను మంత్రిగా ఉన్నప్పుడే నిధులు ఇచ్చి, పనులు జరిగాయని తన ఓటమి తర్వాత ఆ రోడ్డు పనులను పూర్తి చేసుకోలేక, అభివృద్ధి చేసుకోలేక పోయిందని పేర్కొన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కి వివరిస్తే చొరవతో ఈ పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో రోడ్ల విస్తరణతో పాటు రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని మహేందర్ రెడ్డి సూచించారు. ఇందుకు త్వరలో రోడ్డు భద్రత పై ప్రతి వ్యక్తికి అవగాహన కలిగేటట్లుగా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అవగాహన కార్యక్రమాలు ప్రారంభమైతాయని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, సీనియర్ నేత సిత్రాలు శ్రీనివాస్,గడ్డలి రవిందర్,బిర్కిట్ రఘు,పరిమళ, అబ్దుల్ కవి,భగవాన్, అగ్గనూర్ సంకేత్, సిద్దు అయ్యా, ఆదమ్ ఖాన్ తదితరులు ఆయనతో ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతుల ఆదాయం పెంచాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు




**యాదాద్రి భువనగిరి, మహా:** జిల్లాలో ఉద్యాన పంట అయినటువంటి ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యాలను సాధించి, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యానవన, వ్యవసాయ, కోపరేటివ్,ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో అయిల్ ఫామ్ సాగు విస్తరణ పై ఏ .ఓ లకు, పి.ఏ.సి.ఎస్ కార్యదర్శులకు, హార్టికల్చర్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..రైతుల ఆదాయం పెరిగేలా ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లా లో 3500 ఎకరాలలో పంట సాగు లక్ష్యంగా ఉందని,సాగు కోసం రైతులను గుర్తించి అవగాహన కల్పించాలని, సబ్సిడీలు, అంతర పంటల ఆదాయం, డ్రిప్ రాయితీలు తదితర వివరాలను రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. విజయవంతమైన రైతులను రోల్ మోడల్‌గా చూపించి, సాగు విస్తీర్ణాన్ని పెంచాలని ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల సాగు ద్వారా రైతులకు లబ్ధి చేకూరేలా అమలు చేయాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆధునిక సాగు పద్ధతులు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు తదితర వంటి సదుపాయాలను సమర్థవంతంగా అందించాలన్నారు. రైతులు వరి ధాన్యం బదులుగా ఆయిల్ ఫామ్ పంట వేసే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులకై రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తెలిపారు. వర్గాల వారీగా రాయితీలు అందుబాటులో ఉండటంతో, రైతులు సాగు ఖర్చు తగ్గించుకుని ఆదాయం పెంచుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి నెల ఒకరోజు రైతు వేదికలో మండల స్థాయి అధికారులు సంబంధిత శాఖలతో రైతుల సమావేశాలు నిర్వహించి, పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు,రైతులకు లబ్ధి చేకూరేలా గ్రామ స్థాయిలో కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మాధవి,వ్యవసాయ అధికారి రమణ రెడ్డి,కో ఆపరేటివ్ అధికారి శ్రీధర్ నాగార్జున, చైర్మన్లు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ, మండల స్థాయి అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శి లు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాం

## ఆ స్థాయిని నిలిపే బాధ్యత మీదే.. అతిపెద్ద ప్రొబేషనరీ డిఎస్పీల బ్యాచ్ తో డిజిపి బి. శివధర్ రెడ్డి




**హైదరాబాద్: మహా :** దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ ప్రథమ స్థానంలో ఉందని ఆ స్థాయిని నిలుపుకోవలసిన బాధ్యత ప్రొబేషనరీ డిఎస్పీల పైన కూడా ఉందని డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి అన్నారు. ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో గురువారం జరిగిన ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్ల శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి డిజిపి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ ,టీజీ సీఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, పోలీస్ కమిషనర్లు వి. సి .సజ్జనార్ (హైదరాబాద్), సుధీర్ బాబు(రాచకొండ), అవినాష్ మహంతి(సైబరాబాద్) తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో ప్రొబేషనరీ డిఎస్పీలనుఉద్దేశించి డీజీపీ ప్రసంగించారు. దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ పోలీస్ కుటుంబంలోకి అడుగుపెడుతున్న 112 మంది ప్రొబేషనరీ డిఎస్పి లతొ కూడుకున్న అతి పెద్ద బ్యాచ్ ఇదేనని వెల్లడించారు. రానున్న పది నెలల శిక్షణ కాలం మీ నాయకత్వ పయనానికి అకాడమీ పునాది వేస్తుందని, ఈ అకాడమీ వాతావరణం మీలో క్రమశిక్షణ, సమయపాలన, దృక్పథంలో మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. డిజిపి మాట్లాడుతూ....పోలీస్ అధికారి కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా దాని ఆత్మను అర్థం చేసుకోవాలని, నిష్పాక్షికత, ఓర్పు, సహానుభూతి వంటి విలువలే ఒక అధికారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ప్రజలు మిమ్మల్ని అధికారులుగా కాదు న్యాయప్రతినిధులుగా చూస్తారని చెప్పారు. శిక్షణ కఠినమైనదే అయినా ప్రతి క్రమశిక్షణా చర్యలో ఒక అర్థం ఉందని, డ్రిల్, వ్యాయామం, సమిష్టి కృషి ఇవన్నీ మీలో ఆత్మనిగ్రహం పెంచుతాయని ప్రొబేషనరీ డిఎస్పి లకు వివరించారు. క్రమశిక్షణ అంటే శిక్ష కాదు, సంసిద్ధత అని స్పష్టం చేశారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్, సీఐ సెల్, టిజీసీఎస్‌బీ, ఈగిల్ వంటి ప్రత్యేక సంస్థల ద్వారా తెలంగాణ పోలీస్ ఆధునిక పోలీసింగ్‌లో దేశానికి ఆదర్శంగా నిలిచిందని, కమాండ్ కంట్రోల్ సెంటర్, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నాలకు నిదర్శనాలని తెలిపారు. ఈ బ్యాచ్‌లో 38 మంది మహిళా అధికారులు ఉండటం గర్వకారణమని, తెలంగాణ పోలీస్ భవిష్యత్తు మీరే అని అన్నారు. గౌరవం, సమానత్వం ఇక్కడి నుంచే ప్రారంభమవ్వాలని సూచించారు. నాయకత్వం అధికారంతో ప్రారంభమవదని, మీ ప్రవర్తన, నిజాయితీ, సహానుభూతి, సహచరుల పట్ల సానుకూలత — ఇవే నిజమైన నాయకత్వ లక్షణాలని అన్నారు. ఇతరులను నడిపించాలంటే ముందుగా సేవ నేర్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజలు తమ పోలీసులపై అపార విశ్వాసం కలిగి ఉన్నారని, ఆ విశ్వాసం మనం సంపాదించుకున్నదని, 'సేవతో గౌరవం పొందడం' మన నినాదమని తెలిపారు. యూనిఫాం ధరించే ప్రతి సారి ఆ విలువలు మీ ప్రవర్తనలో ప్రతిఫలించాలన్నారు. ప్రొబేషనరీ అధికారులకు మూడు ప్రాథమిక విలువలను పాటించాలని సూచించారు. నిజాయితీ, సహానుభూతి, వృత్తి నైపుణ్యత. ఎవరూ చూడని వేళల్లో కూడా సత్యనిష్ఠగా ఉండాలని, పౌరుడి భావనను అర్థం చేసుకోవాలని, పనిలో ప్రావీణ్యం సాధించాలని తెలిపారు.పోలీస్ అధికారికి నిజమైన అధికారం యూనిఫాం మీద ఉన్న నక్షత్రాల వల్ల రాదనీ,ప్రజల కళ్లలో కనిపించే విశ్వాసం వల్ల వస్తుందని చెప్పారు. భద్రత, గౌరవం, న్యాయం, వృత్తి నైపుణ్యతకు ప్రతీకలుగా నిలవాలని ఆకాంక్షించారు. డిజిపి తన ప్రసంగం ముగింపు సందర్భంగా "విధి నిర్వహణతో గౌరవం, సత్యనిష్ఠతో నాయకత్వం, కరుణతో రక్షణ కల్పించేలా శిక్షణ పొందాలన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ మాట్లాడుతూ.... పది నెలపాటు జరగనున్న శిక్షణ కార్యక్రమానికి సంసిద్ధులై ఉండాలని అన్నారు. మొదటి దశలో 42 వారాలపాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సిలబస్ కాపీలను డిజిపి ఆవిష్కరించారు. శిక్షణ పొందుతున్న ట్రైనీలు వారి అనుభవాలను పంచుకున్నారు. ఐజిపిలు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఎం .రమేష్, రమేష్‌నాయుడు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు ఎన్.వెంకటేశ్వర్లు , మురళీధర్ , జి కవిత పాల్గొన్నారు.



# ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలి

- ప్రతి వాహనం ఇన్సూరెన్స్, పర్మిట్, ఫిట్‌నెస్ కచ్చితంగా ఉండాలి
- అధికారులను ఆదేశించిన రోడ్డు భద్రతా కమిటీ

**హైదరాబాద్, మహా:** ఆర్టీసీ బస్సుల ఫిట్‌నెస్ మరోసారి తనిఖీ చేయాలని, వాటితో పాటు ఇతర బస్సులు, కమర్షియల్ వాహనాలను తనిఖీ చేసి ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలని అధికారులను రోడ్డు భద్రతా కమిటీ ఆదేశించింది. చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై సుప్రీం కోర్టు రోడ్డు భద్రత కమిటీ సమీక్ష నిర్వహించింది. సుప్రీంకోర్టు నియమించిన రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే, సభ్యులు సంజయ్ బందోపాధ్యాయ గురువారం హైదరాబాద్‌కు విచ్చేసి.. చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి గల కారణాలను కమిటీ అడిగి తెలుసుకుంది. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి.. ప్రమాదం జరగడానికి గల కారణాలను కమిటీకి తెలియజేశారు. ప్రతి వాహనం ఇన్సూరెన్స్, పర్మిట్, ఫిట్‌నెస్ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి విస్తరణ పనులను తొందరగా చేపట్టి పూర్తి చేయాలని ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులకు సూచించారు. మైనింగ్ క్వారీల నుంచి పరిమితికి మించి లోడ్ వెళ్లకుండా చూడాలని మైనింగ్, రవాణా శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రత నిధిని ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతా కమిటీ సమావేశంలో రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, మైనింగ్ డైరెక్టర్ భవేశ్ మిశ్రా, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, ఆర్టీసీ, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌కు దరఖాస్తుల వెలువ



**యాదాద్రి భువనగిరి, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ కి వెల్లువెత్తిన దరఖాస్తులు అందులో కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు.. గురువారం రోజు కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక గ్రీవెన్స్ కి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తూ అందులో భాగంగా దీర్ఘకాలం పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్... బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంప్లాయిస్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయబోయే వైన్స్ షాప్ వల్ల కాలనీ వాసులు ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందని, అనుమతి ఇవ్వవద్దని అని వినతి ఇవ్వడంతో వెంటనే సంబధిత ఎక్సైజ్ సూపరింటెండెట్ కి ఫోన్ చేసి వెళ్లి పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించిన కలెక్టర్.. భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ భర్త ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడని, కుమారుడు మతిస్థిమితం సరిగా లేదని కుటుంబపోషణ కష్టంగా ఉందని వినతి ఇవ్వడంతో వెంటనే లీడ్ బ్యాంకు మేనేజర్ కి ఫోన్ చేసి వీరి లోన్ లో కిరాణా డబ్బా కొట్టు పెట్టించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్...

## రైనా, ధావన్‌కు ఈడీ షాక్

**ఢిల్లీ, మహా:** అక్రమ బెట్టింగ్ యాప్‌ల కేసులో భారత క్రికెట్ మాజీ ఆటగాళ్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లపై ఈడీ కొరడా ఝుళిపించింది. ఈ ఇద్దరిపై కఠిన చర్యలు తీసుకుని, వారికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు సంస్థ గురువారం ప్రకటించింది. రైనా పేరుతో ఉన్న రూ.6.64 కోట్ల మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, ధావన్ పేరుతో ఉన్న రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్థిని ఈడీ అటాచ్ చేసినట్లు వివరించింది.ఈ చర్యలు 1xBet అనే విదేశీ బెట్టింగ్ సంస్థ, దాని అనుబంధ బ్రాండ్లు 1xBat, 1xBat Sporting Lines పై కొనసాగుతున్న దర్యాప్తులో భాగమని అధికారులు తెలిపారు. రైనా, ధావన్ ఇద్దరూ ఈ బ్రాండ్లతో ప్రమోషన్ ఒప్పందాలు చేసుకుని ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు విచారణలో తేలింది. ఈ ఒప్పందాల చెల్లింపులు అనుమానాస్పద విదేశీ మార్గాల ద్వారా జరిగాయని, అవి అక్రమ బెట్టింగ్ కార్యకలాపాల ద్వారా వచ్చిన నేరపూరిత మొత్తాలని అని ఈడీ నిర్ధారించింది. ఈడీ దర్యాప్తులో 1xBet సంస్థ భారత్‌లో విస్తృతంగా అక్రమ బెట్టింగ్ నెట్‌వర్క్ నడిపిందని వెల్లడైంది. దేశవ్యాప్తంగా 6,000కి పైగా 'మ్యూల్ అకౌంట్స్' (నకిలీ బ్యాంకు ఖాతాలు) ద్వారా ఈ నిధులు చలామణి అయినట్లు అధికారులు తెలిపారు. వినియోగదారుల నుండి వసూలుచేసిన సొమ్మును పేమెంట్ గేట్‌వేలు, మోసపూరిత వ్యాపార ఖాతాల ద్వారా తరలించారని, వాటిలో చాలావరకు కేవైసీ ధృవీకరణ లేకుండానే సాగినట్లు తేలింది. ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా సేకరించిన మొత్తాలు రూ.1,000 కోట్లకు మించి ఉన్నాయని ఈడీ అంచనా వేసింది. ఇప్పటికే నాలుగు పేమెంట్ గేట్‌వేల్లో పరిశోధనలు జరిపి, 60 బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.4 కోట్లకు పైగా మొత్తాన్ని స్తంభింపజేసినట్లు అధికారులు తెలిపారు.



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రముఖ రామోజీ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 16న జరగనున్న 'రామోజీ గ్రూప్ ఫౌండేషన్ డే' వేడుకల్లో భాగంగా నిర్వహించే 'రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల' ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రిని ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కందూర్ రఘువీరారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పీ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. - మహా , హైదరాబాద్



# అమెరికాలో కూలిన కార్గో విమానం

## భారీ అగ్నికీలలు.. ముగ్గురు మృతి

**న్యూయార్, మహా:** అమెరికాలోని కెంటకీ రాష్ట్రం లూయిస్విల్లే మహమ్మద్ అలీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో కార్గో విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంతో ఫ్లైట్ పేలిపోయి ఆ ప్రాంతంలో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ప్రమాద సమయంలో విమానంలో ఉన్న ముగ్గురు సిబ్బంది దుర్మరణం చెందారు.

# అమీన్ పీర్ దర్గాలో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రార్థనలు




**కడప, మహా:** కడప జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రసిద్ధ అమీన్ పీర్ దర్గాలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రార్థనలు నిర్వహించారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చాదర్ సమర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డితో కలిసి తలపై పూల చాదర్ పెట్టుకొని సాంప్రదాయ పద్ధతిలో దర్గాకు సమర్పించారు. ఆసర్ ఎ ముబారక్ లో మొహమ్మ ద్ ప్రవక్త వారి వంశీకుల పవిత్ర ఆనవాలను పీఠాధిపతి ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథన్, జిల్లా ఉన్నతాధికారులు దిశా పోలీస్ స్టేషన్ నుండి పెద్ద దర్గా వరకు కాలినడకన చాదర్ తీసుకొని వచ్చి హజారత్ సూఫీ సర్ మస్త్ సాని చిల్లా కష్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మద్ హుస్సేనీ చీష్టి ఉల్ ఖాదరి వారి మజార్ పై సమర్పించారు.

# చనిపోయిన రైతు బీమా కోసం లంచం

## పట్టుబడిన ఏఈఓ

**మహబూబాబాద్, మహా :** చనిపోయిన రైతు కుటుంబానికి ప్రభుత్వం అందించే బీమా మంజూరు కోసం లంచం డిమాండ్ చేసిన అగ్రికల్చర్ అధికారి ఏసీబీ వలకు చిక్కాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మండలంలోని అనేపురం గ్రామానికి చెందిన రైతు బిక్కు అక్టోబర్ 14న మృతి చెందగా, ఆయన కుమారుడు నామినీగా రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే, అనేపురం క్లస్టర్ ఏఈఓ గాడిపెల్లి సందీప్ బీమా పత్రాలు ఆన్లైన్‌లో పంపించాలంటే రూ.20 వేల లంచం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. డబ్బులు ఇవ్వకుండానే పని చేయించుకోవాలని నిర్ణయించిన రైతు కుమారుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. అయితే గురువారం మరిపెడలోని జేజే బార్ అండ్ రెస్టారెంట్ ఎదుట రూ. 10 వేల లంచం తీసుకుంటుండగా ఏఈఓ సందీప్‌ను పట్టుకున్నారు. నిందితుడిని శుక్రవారం ఉదయం వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ చేయనున్నట్లు డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు.





# అభివృద్ధే ఆయుధం... జనబలమే నినాదం

## జూబ్లీహిల్స్‌లో రెండేళ్ళ పథకాలపై జనం జేజేలు

## లక్షణంగా.. లక్షమందికి ప్రయోజనం

మహా నెట్ వర్క్ :

జూబ్లీహిల్స్ బైపోల్ లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయ ప్రతిబింబాలు కనబడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారసభల్లో రేషన్ కార్డులు, ఉచిత బస్సులు, సన్నబియ్యం, ఫ్రీ కరెంట్, 500కే గ్యాస్ గురించి చెప్పినపుడు పథకాల లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తూ తమకు అందుతున్నాయని చెప్పారు. తమ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు లక్ష మందిని దాటడంతో, ఈ ఉప ఎన్నికను 'ప్రజా పాలన విజయోత్సవం'గా మార్చాలని అధికార పార్టీ ప్రణాళిక సిద్ధం చేసింది. నియోజకవర్గంలో మొత్తం 3.98 లక్షల మంది ఓటర్లు ఉండగా, అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమకు అత్యంత నమ్మకమైన ఓటు బ్యాంకుగా మారతాయని కాంగ్రెస్ సర్కార్ ధీమా ప్రదర్శిస్తోంది.

### లక్ష మందికి లక్షణంగా..

సంక్షేమమే ప్రధాన బలం అభివృద్ధి నినాదంతో ప్రజా ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముందంజలో ఉంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 3.98 లక్షల మంది ఓటర్లున్నారు. నియోజకవర్గంలోని దాదాపు లక్ష కుటుంబాలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందుతున్నారు. ఆరు గ్యారంటీలతో పాటు సన్న బియ్యం పథకాలు, ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ ఇక్కడ అధికార పార్టీకి నమ్మకమైన ఓటు బ్యాంకుగా మారాయి. నియోజకవర్గంలో 200 యూనిట్లలోపు ఉచిత గృహ విద్యుత్‌తో 25,925 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. రూ.500లకు గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల్లో 19,658 కుటుంబాలు ఉన్నాయి.

### ఉచిత బస్సు ప్రయాణానికి మహిళల జై

ప్రజా ప్రభుత్వం అమలు చేసిన అత్యంత విజయవంతమైన పథకాల్లో ఒకటైన ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి పథకం) జూబ్లీహిల్స్‌లో గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నట్లు తెలుస్తోంది. 2023 డిసెంబర్ 9 నుంచి ఇప్పటివరకు హైదరాబాద్‌లో కోటి మందికిపైగా మహిళలు జీరో టికెట్‌పై ప్రయాణించారు. దీని ద్వారా దాదాపు రూ.2,410 కోట్లు ఆదా అయినట్లు అంచనా. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా దాదాపు రూ.120 కోట్లు ఆదా చేసుకున్నారు. ఈ ఆర్థిక ఉపశమనం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మహిళా ఓటర్ల మద్దతు కూడగట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని అధికార కాంగ్రెస్ భావిస్తోంది.

### సన్న బియ్యం.. కొత్త కార్డుల పంపిణీ

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అర్హులైన పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేసింది. మొత్తం 14,197 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 8,123 మంది పేర్లను నమోదు చేసింది. అంతేకాకుండా.. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధిదారులను ఆకర్షించింది. జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా ప్రతి రోజు ఉదయం రూ.5 కే బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ విజయవంతంగా అమలవుతోంది. సిటీలో ప్రతి రోజు 25 వేల మంది పేదలు, బస్తీ వాసులు, రోజువారీ కూలీలు మరియు చిన్న ఉద్యోగులు ఈ పథకంతో డబ్బు ఆదా చేసుకుంటున్నారు.

### 4 వేల ఇళ్ళు.. 4 వేల కోట్ల ప్రగతి

చెప్పింది చెప్పినట్లుగా చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ ప్రజలకు 5వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు జీవోలు ఇచ్చామని, జూబ్లీహిల్స్ ప్రగతికి కూడా అదే రీతిన ఇస్తామని సీఎం చెప్పారు. 4వేల మందికి ఇళ్ళు మంజూరుచేస్తామని భరోసానిచ్చారు. ఇళ్ళు, నిధుల ప్రభావం స్పష్టంగా కనబడుతోంది. గత మూడుమాసాలుగా వివేక్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావులు రూ.300కోట్లకు పైగా విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. మొత్తంగా జూబ్లీహిల్స్ లో సర్కారు ప్రగతి ప్రభావం, సంక్షేమం ఎఫెక్ట్ స్పష్టంగా కనబడుతోంది.

### అభివృద్ధిపై భారీ ఖర్చు

ప్రజా ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్కింద రూ.5.51 కోట్లతో చేపట్టిన రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి పనులు నిర్మాణంలో ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలకు క్రమం తప్పకుండా నల్లా నీటిని సరఫరా చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. నల్లా నీటి సరఫరాతో పాటు సీవరేజీ అభివృద్ధి పనులకు రూ.6.43 కోట్లతో ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్, కేబీఆర్ ఎంట్రన్స్ జంక్షన్, రోడ్ నెంబర్ 45 జంక్షన్, ఫిల్మ్ నగర్, మహారాజా అగ్రసేన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్లలో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించడానికి రూ.826 కోట్ల ఖర్చుతో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. కొత్తగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 11 కేవీ ఫీడర్లు మరియు 13 కిలోమీటర్ల మేరకు ఎల్టీ లైన్ ఆధునీకరణ పనులకు రూ.11 కోట్లు ఖర్చు చేస్తున్నారు. భవిష్యత్తు కోసం ఈ నియోజకవర్గంలో రూ.162 కోట్లతో అండర్ గ్రౌండ్ విద్యుత్తు లైన్ వేయాలని జీహెచ్ఎంసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మొత్తం మీద, ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు, భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమకు విజయాన్ని ఖాయం చేస్తుందని అధికార పార్టీ నమ్మకంతో ఉంది.





### బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కమిషనర్ ఆధ్వర్యం లో

# కౌన్సిల్ సమీక్ష సమావేశం

**పలు అభివృద్ధి పనులు మరియు సమస్యల పరిష్కారాలపై చర్చించిన అధికారులు**




**గండిపేట,మహా:** గండిపేట మండలంలోని బండ్ల గూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయం లో గురువారం కమీషనర్ బి.శరత్ చంద్ర ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండ్లగూడ కార్పొరేషన్ లో సమస్యలు మరియు అభివృద్ధి చేయవలసిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, త్రాగునీటి వనరులు, వార్డు వారీగా కార్యచరణ ప్రణాళిక, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ఫ్రైడే డ్రైడే, ట్రేడ్ లైసెన్స్, జనన మరియు మరణ దృవీకరణ పత్రాల జారీ, సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ మిషినరీ కొనుగోలు, నూతన ప్రజా మరుగుదొడ్లు నిర్మాణం, LRS, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణల పై చర్యలు, అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, కోర్టు కేసులు, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాధన మరియు స్ట్రీట్ వెండర్స్ జోన్స్ విధానం, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, అన్అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, భువన్ జీయో ట్యాగింగ్, IGRS రెగ్యులర్, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వహణ మరియు రిపేర్స్, వన మహోత్సవం నందు టార్గెట్ ప్రకారము పార్కులు, ఓపెన్ స్పేస్, ప్రభుత్వ సంస్థలలో మొక్కలు నాటుట మరియు సంరక్షణ, అక్కౌంట్స్ విభాగము నుండి చెల్లింపులు, బ్యాలెన్స్ వివరాలు, ఆడిట్ అభ్యంతరాల, సమాచార హక్కు చట్టము 2005 పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వివరాలు, ప్రభుత్వ, ఔట్ సోర్కింగ్ ఉద్యోగుల వేతనాలు మరియు సర్వీస్ వంటి అంశాలపైన చర్చలు జరిపి సరైన పద్ధతిలో అమలుపరచాలని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో AMC D. చంద్రశేఖర్ రెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వారిసహాయకులు, వార్డు అధికారులు, DEOలు, W.Iలు, BCలు, RPలు మరియు శానిటరి జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖకు నాలుగు కోట్ల భూమి విరాళం

**రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇచ్చిన మాట ప్రకారం తన సొంత భూమిని, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, అధికారికంగా వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేశారు. గత రెండు నెలల క్రితమే తన స్వగ్రామం, రంగారెడ్డి జిల్లా, యాచారం గ్రామంలో నాలుగు కోట్ల విలువ చేసే, రెండు వేల గజాల స్థలాన్ని, అందులో ఉన్న భవనాన్ని, వ్యవసాయ శాఖకు రాసివ్వనున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే గురువారం వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. నిన్న మొన్నటి వరకు యాచారం మండలంలోని రైతులు పండించే ఉత్పత్తుల నిల్వ, ఇతర వ్యవసాయ అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది ఉండేది. ఆ స్థలం వ్యవసాయ శాఖకు, శాశ్వతంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలంటే, ప్రభుత్వానికి రాసిస్తే బాగుంటుందనే ఆలోచనతో, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలోనే ఈ విషయాన్ని స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి ప్రకటించడం జరిగింది. ఐతే దానికి సంబందించిన అధికారికంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ హర్షన్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఈ ప్రక్రియలో వ్యవసాయ శాఖ రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా, ఏడీఏ సుజాత, ఏవో రవినాధ్ పాల్గొన్నారు.

# డిజిటల్ ప్రపంచంలో విద్యార్థులకు అప్రమత్తత అవసరం

**బెల్లంపల్లి ఏసీపీ, మందమర్రి సీఐల వెల్లడి**




**మందమర్రి, మహా :** డిజిటల్ ప్రపంచంలో విద్యార్థులకు అప్రమత్తత అవసరమని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి లు వాక్యానించారు. గురువారం మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "సైబర్ జాగరూకత దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో యువతరం ఇంటర్నెట్ వాడకంలో అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. సైబర్ నేరగాళ్లు అమాయకులను ఎలా టార్గెట్ చేస్తున్నారో విద్యార్థులకు వివరించారు. అదేవిందగా ఈ అవగాహన విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు పంచుకోవాలని తద్వారా అందరికీ అవగాహన కలుగుతుందని ఏసిపి పేర్కొన్నారు. పార్ట్ టైమ్ జాబ్ స్కామ్‌లు సులభంగా డబ్బు సంపాదించవచ్చని ఆశ చూపించి, మొదట చిన్న మొత్తంగా డబ్బులు చెల్లించమని కోరి, చివరకు పెద్ద మొత్తంలో పంపించాలని మోసం చేయడం పరిపాటిగా మారిందని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ అపరిచితులు ప్రభుత్వ అధికారులుగా, పోలీసులగా ఫోన్ చేసి, లీగల్ చిక్కులు, అరెస్టుల పేరుతో బెదిరించి, డబ్బులు డిమాండ్ చేయడం ఈమధ్య మామూలు అయిపోయిందని చెప్పుకొచ్చారు. అనతికాలంలోనే అధిక రాబడి ఇస్తామని నమ్మించి, నకిలీ క్రిప్టో, షేర్ మార్కెట్ పథకాలలో పెట్టుబడులు పెట్టించడం కూడా మోసాలలో భాగమేనని గ్రహించాలని వివరించారు. ఆన్‌లైన్‌లో తప్పుడు కస్టమర్ కేర్ నంబర్‌ను వెతికి, మోసగాళ్లకు ఓటిపి, వ్యక్తిగత సమాచారాన్ని ఇచ్చి నష్టపోరాదని చెప్పారు. విద్యార్థులకు నేటి తరుణంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి, అపరిచితుల నుండి వచ్చే లింకులు, కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవ్వరికీ ఇవ్వొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్.ఐ. రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్, పోలీస్ సిబ్బంది సైతం విద్యార్థులలో డిజిటల్ భద్రతపై మరింత అవగాహన కల్పించారు. ఎలాంటి మోసం జరిగినా ఆలస్యం చేయకుండా తక్షణమే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

# నేడు వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య**

**మంచిర్యాల, మహా :** నేడు ఉదయం 10 గంటలకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వందేమాతర గేయం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని భారత దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 149 సంవత్సరాల క్రితం బంకించంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేశారని ఆయన వెల్లడించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/స్థానిక సంస్థల/ఎయిడెడ్/ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.

# బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం-ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా




**ఆదిలాబాద్ ,మహా :** బాల్య వివాహ రహిత తెలంగాణ సాధనలో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి డిసెంబర్ 1 వరకు నెలరోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జిల్లాలో ప్రారంభమయ్యాయి. బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం భాగంగా గురువారం స్థానిక భుక్తాపూర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారి యొక్క శారీరక, మానసిక ఎదుగుదలకు బాల్య వివాహం పెద్ద అడ్డంకిగా మారుతుందని, తక్కువ వయసులో వివాహం వల్ల విద్యా అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహం చట్టరిత్యా నేరమని, దీన్ని అరికట్టడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి కమిటీలు బాల్య వివాహాల నివారణలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు తమ పరిధిలోని డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి, తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి విద్యలోకి తీసుకురావడం అత్యంత అవసరమని తెలిపారు. ఏదైనా బాల్య వివాహం సమాచారం తెలిసిన వెంటనే బాలల రక్షణ కోసం 1098, మహిళల భద్రత కోసం 181, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్లను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు చదువులో రాణించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలో అవగాహన కల్పించే బాధ్యత కూడా విద్యార్థులదే అని ప్రోత్సహించారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో కలిసి ఆమె బాల్య వివాహ రహిత తెలంగాణ ప్రతిజ్ఞ చేశారు. జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రధానోపాధ్యాయులు సాజీల బేగం, యశోద, రాజేంద్ర ప్రసాద్, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య పాల్గొన్నారు.

# జిల్లాలోని వసతి గృహాల నిర్వహణపై సమీక్షా

**జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

- ఆర్సిఓలు, డిసిఓలు, విద్యాశాఖ అధికారులతో సమావేశం
- న్యూట్రిషన్ల పై ప్రత్యేక దృష్టి, పిల్లలకు నాణ్యమైన విద్య
- వసతి గృహాల నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యత



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జిల్లాలోని వసతి గృహాల నిర్వహణపై సమీక్షా సమావేశం, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ నిర్వహించారు. గురువారం విక్టోరియా మెమోరియల్ హోం నందు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సంక్షేమ అధికారులు, గురుకులాల ఆర్సిఓలు, డిసిఓలు, విద్యాశాఖల అధికారులతో కలిసి ఫుడ్ సేఫ్టీ, విద్యా విధానం బోధనలు, న్యూట్రిషన్, సానిటేషన్, ఎడ్యుకేషన్, హెల్త్, కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలోని వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, తదితర అంశాలపై అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య, ఆరోగ్యం, సానిటేషన్, న్యూట్రిషన్ల పై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన విద్య బోధనలు ఆహారం వసతి తరగతి గదుల నిర్వహణ నూతన విద్యావిధానం ద్వారా సాంకేతిక బోధనల ద్వారా ప్రతి సబ్జెక్టుకు అనుగుణంగా చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని, జిల్లాలోని అన్ని వసతి గృహాల నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యతగా పని చేయాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ కార్డును రూపొందించి వారి యొక్క ఆరోగ్యం పై, ఆర్ బి ఎస్ కె బృందాల ద్వారా షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వసతి గృహాలలో నాణ్యమైన కూరగాయలను, ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని, రాత్రి వేళలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, పరిసరాలు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, కిచెన్ షెడ్, పరిసరాలలో నిత్యం సానిటేషన్ నిర్వహించాలని, ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, వారి పరిధిలో ఉన్న అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీ చేయాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రామరావు, ఎస్టీ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, సంబంధిత ఆర్సీఓలు, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 42 శాతం రిజర్వేషన్ సాధనకు బీసీలు

# మిలటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలి


- రాజకీయ ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్
- అంబేద్కర్ విగ్రహం దగ్గర మౌన దీక్ష




**వలిగొండ, మహా :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం మిలటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రాజకీయ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు బీసీల ఉద్యమానికి రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని వారు డిమాండ్ చేశారు హక్కుల సాధన కోసం తాడోపేడో తేల్చుకోవడానికి బీసీ సోదరులు అవసరమైతే త్యాగాలకు సిద్ధపడాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి గాజుల ఆంజనేయులు మెరుగు వెంకటేశం ఈర్లపల్లి ముత్యాలు, నానచర్ల రమేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ నాయకులు బొడిగె సుదర్శన్ సుద్దాల సాయికుమార్ బీసీ నాయకులు వేల్పుల యాద మల్లయ్య నాన్నంచర్ల రమేష్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు ఉద్యమకారుడు జోగు అంజయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ బిఎస్పి నాయకులు గుండు కృష్ణ గౌడ్ చేగురి అజయ్ పట్నం బాలయ్య పబ్బు స్వామి సేట్టయ్య కొండూరు సత్తయ్య. తదితరులు పాల్గొన్నారు

### మంత్రులు కోమటిరెడ్డి , జూపల్లితో

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంటింటి ప్రచారం





**జూబ్లీ హిల్స్, మహా :** జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా గురువారం నాడు రహమత్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎక్సైజ్,పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావులతో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆరెస్ పాలనలో చేసిన మోసలు, కాంగ్రెస్ప్రజా పాలనలో చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలుపుతూ ఓట్లను ఓడు అభ్యర్థించారు.. స్థానిక బిడ్డ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసిగెలిపించాలని వారు కోరారు.

## ఐజేయు కౌన్సిల్ సభ్యులుగా కేశెట్టి వంశీకృష్ణ నియామకం



**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కేశెట్టి వంశీకృష్ణ ఐజేయు కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కౌన్సిల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవీంద్ర శేషు ఒక ప్రకటనలో తెలిపారు. ఐజేయు కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కేశెట్టి వంశీకృష్ణ ను టీయూడబ్ల్యూజే మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులు మద్దెల సంజీవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాశ్ రెడ్డి లు అభినందించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐజేయు కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికచేసిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వీరాతలీ, కార్యదర్శి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుండి యూనియన్ బలోపేతానికి తన శక్తి మేరకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



## ఘనంగా సత్యసాయి శత జయంతి వేడుకలు

**ఆదిలాబాద్ ,మహా :** భగవాన్ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలను ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.ఈ సందర్భంగా ప్రతీ రోజు భజన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు నిర్వహాకులు తెలిపారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని అజయ్ పాండే నివాసంలో భజన గీతాలు ఆలపించారు. ప్రతీ రోజు సాయంత్రం 6 నుండి 630 వరకు వేద పఠనం, 630 నుండి 7 గంటల వరకు దీపోత్సవం, రాత్రి 7 నుండి 8 వరకు భజన అనంతరం మహాన్నదాన ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. భక్తులు భగవాన్ సత్యసాయి శతజయంతి వేడుకలలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం

**ప్రఫుల్ రాంరెడ్డి ఉద్యమ కారుల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు**



**జూబ్లీ హిల్స్, మహా :** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు ప్రఫుల్ రాంరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు... గురువారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమాజిగూడ డివిజన్ తో పాటు కృష్ణ నగర్ లో తెలంగాణ ఉద్యమం కారులతో కలిసి నవీన్ యాదవ్ చేయి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.. తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ విస్మరించారని ఆయన ఆరోపించారు బిజెపి కూడ పట్టించికోలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యమకారులను గుర్తించిందని అందుకే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రకటించి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు... ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర నాయకులు శంకర్ రావు ,TUJAC నాయకులు ఎర్ర జాన్సన్,వేముల యాదగిరి, కోరె సాయిరాం,కాంపల్లి సాయిలు,నర్సన్న,సుచరిత,సంపత్,సంజీవ్ కుమార్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతపనివారల సమస్యలను వెంటనే పరిష్కరించాలి





**ఎర్ర రమేష్ గౌడ్**

**వలిగొండ రామన్నపేట, మహా:** గీతపనివారలకు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్ గ్రేషియో బకాయిలను వెంటనే విడుదల చేయాలని రామన్నపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు రామన్నపేట గీత పని వారలసంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ ధర్నా కార్యక్రమానికి గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్రేషన్ 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు తాత్కాలికంగా గాయపడిన వారికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం రద్దు చేయాలని, అన్నారు ప్రభుత్వ సివిల్ సర్జన్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు అందజేయాలని, ప్రతి సొసైటీకి టిఎఫ్టిలకు గ్రామాల పునాదిగా వనం పెంపకాలకు 560 జీవో ప్రకారం ఐదు నుండి పది ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ప్రమాదవశాత్తు గీత పనివారలు చనిపోయినట్లయితే అతని భార్యకు వెంటనే పెన్షన్ ఇవ్వాలని, 50 ఏండ్లు నిండిన గీత వృత్తిదారులు ఫించను వెంటనే మంజూరు చేయాలని,అన్నారు

# మైనర్ బాలిక పై అత్యాచారం

**తీర్పు నిచ్చిన జిల్లా అదనపు ప్రధాన న్యాయమూర్తి**

**ఆదిలాబాద్ మహా :** మైనర్ బాలిక పై అత్యాచారం కేసులో ఆదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. పి.శివరామ్ ప్రసాద్ ఇద్దరికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ 10,000/జరిమానా విధించారు.కేసు వివరాలు చూస్తే.. 2025 ఫిబ్రవరి 14 న మధ్యాహ్నం సమయములో బాధితురాలి ఇంటి ప్రక్కన అద్దెకుంటున్న A3 దుపత్రే సుస్మా బాధితురాలిని టీ త్రాగేందుకు రమ్మని ఇంటిలోకి పిలిచింది. తన భర్త A1. ఇంగోలే అనిల్ ను బాధితురాలిని ఇంటి లోపల ఉంచి తలుపులు పెట్టి బయట కాపలా ఉంది. దీంతో అనిల్ బాధితురాలిని బలవంతంగా మానభంగము చేసాడు. బాధితురాలు కేకలు వేస్తున్న సమయంలో A2.ఇంగోలే గంగాధర్ వచ్చి బాధితురాలిని గట్టిగా పట్టుకొన్నాడు. అనిల్ కటింగ్ ప్లేయర్ తో బాధితురాలి మెడపై కొట్టి గాయపరచి అనంతరం ఇద్దరూ బాధితురాలిపై అత్యాచారం చేసారు. విషయం ఎవ్వరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లో జరిగిన ఈ ఘటనపై అప్పటి ఎస్సై సయ్యద్ ముజాయిద్ కేసు నమోదు చేయగా, ప్రస్తుత డిఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి సాక్షులను విచారించి నేరస్తులపై చార్జిషీటు దాఖలు చేసారు. ఈ కేసులో విచారణ నిమిత్తం కోర్టు లైజన్ అధికారి జి.పండరి , కోర్టు డ్యూటీ అధికారి ఆశన్న ప్రవేశపెట్టిన 18 మంది సాక్షులను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.ప్రవీణ్ కుమార్ విచారించి నిందితులపై నేరం రుజువు చేసారు. నేరం రుజువు కావడంతో ఆదిలాబాద్ అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.పి.శివరామ్ ప్రసాద్ రావు ఎ1 ,ఏ2 నిందితులకు 20 సంవత్సరాల కఠిన కారాకార శిక్ష , ఒక్కొక్కరికి రూ 10.వేల రూపాయల జరిమానా విధించారు. అదే విధంగా సహకరించిన ఏ3 కి మూడు నెలల జైలు శిక్ష 5 వందల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. అలాగే బాధితురాలికి 5 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని జడ్జి ఉత్తర్వులు జారీ చేసారు. కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రవీణ్ కుమార్ కు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు..నేరం చేసే వారికి ఖచ్చితంగా శిక్ష పడుతుందనే నమ్మకం న్యాయస్థానం ద్వారా లభిస్తుందని, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని ఎస్పీ అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం దృష్టి నుండి తప్పించుకోలేరని తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

**బీబీనగర్, మహా:** వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం బీబీనగర్ మండలం జమీలా పేట, రాయరావు పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అందులో ఎన్ని ఇండ్లు పూర్తి అయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో పూర్తి అయిన వెంటనే డబ్బులు జమ అవుతాయని అన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలి
- అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ఆశా యూనియన్ 3 వ జిల్లా మహాసభలు జయప్రదం




**మంచిర్యాల, మహా :** ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆశా వర్కర్ల యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎస్ సమ్మక్క, కార్యదర్శి సరోజ, గౌరవ అధ్యక్షులు సంకె రవి, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ లు డిమాండ్ చేశారు. గురువారం ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు 3 వ జిల్లా మహాసభలు గురువారం మంచిర్యాల పట్టణంలో జరిగాయి. సభకు ముందు ఈ మధ్యకాలంలో మృతిచెందిన ఆశా వర్కర్లకు, ప్రజాసంఘాల నాయకులకు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం,ఉద్యోగ భద్రత కల్పించకుండా శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్లుగా తాము విధులు నిర్వహిస్తున్న కూడా ఉద్యోగ భద్రత, పెన్షన్ ఇతర సౌకర్యాలు ప్రభుత్వాలు అమలు చేయడం లేదని చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న పిఆర్సి డబ్బులను తక్షణమే చెల్లించాలన్నారు. ప్రతి ఆశ వర్కర్ కు ప్రభుత్వం ఇచ్చేటువంటి సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ మహాసభలో పట్టణ పౌర వేదిక కన్వీనర్ జి ప్రకాష్, సీఐటీయూ జిల్లా నాయకులు దేవదాస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుమసా అశోక్ లు ఉన్నారు. అనంతరం 25 మందితో నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సంకె రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ శోభ, జిల్లా అధ్యక్షురాలుగా ఎస్ సమ్మక్క, జిల్లా కార్యదర్శిగా సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలుగా విజయలక్ష్మి, అరుంధతి, కవిత , జిల్లా కోశాధికారిగా పద్మ, జిల్లా సహాయ కార్యదర్శులుగా సునీత, సువర్ణ, ఉదయ, జిల్లా కమిటీ సభ్యులుగా అనురాధ, లక్ష్మి భాగ్య, కవిత, రాజేశ్వరి, పుష్ప, లావణ్య, సుజాత, నీరజ, లీల లను ఎన్నుకొన్నారు.

## వైభవంగా ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

### జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ప్రముఖ హీరోయిన్ శ్రీ లీల






**వరంగల్ మహా;** వరంగల్ మహా నగరంలోని స్టేషన్ రోడ్డు లో ఉన్న పాత సునీల్ థియేటర్ స్థలంలోనే ఏర్పాటు చేసిన ఆర్ఎస్ బ్రదర్స్ 15వ నూతన షాపింగ్ మాల్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఆర్ఎస్ బ్రదర్స్ వారి 15వ బ్రాంచ్ వస్త్ర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ తార శ్రీ లీల హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభం చేశారు. ప్రస్తుతం ఆర్ఎస్ బ్రదర్ షాపింగ్ మాల్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న శ్రీలీల వరంగల్ నగరంలో ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ బ్రాంచ్ ను ప్రారంభించిన అనంతరం అందులోని వెరైటీ పట్టు చీరలు, జ్యువెలరీ కలెక్షన్స్ తో పాటు మెన్స్ వేర్, కిడ్స్ వేర్ లను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సినీ తార శ్రీ లీల ను చూసేందుకు పెద్ద ఎత్తున అభిమానులు హాజరయ్యారు. దీంతో ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ఆవరణ సందడిగా మారింది. ఈ సందర్భంగా ప్రముఖ సినీ తార శ్రీ లీల మాట్లాడుతూ, ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ లో అన్ని రకములైన పట్టు చీరలతో పాటు అందరికీ కావలసిన విభిన్నమైన బ్రాండెడ్ దుస్తులను సరసమైన ధరలలో అందుబాటులో ఉంచారని, ఆర్ఎస్ బ్రదర్స్ యజమాన్యం కచ్చితంగా ప్రజల అభిమానాన్ని చురగొంటున్నదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు ప్రేమ కలిగిన వారని ఇక్కడికి వచ్చిన మిమ్మల్ని చూస్తే ఆనందంగా ఉందని చక్కటి క్రమశిక్షణతో ఉన్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని శ్రీ లీల అన్నారు. భారీగా తరలివచ్చిన అభిమానులు పోట పోటీగా తమ అభిమాన హీరోయిన్ ను చూసి కేరింతలు కొడుతూ ఫోటోలు తీశారు. ఇందుకు హీరోయిన్ శ్రీలీల కూడా అభిమానులకు అభివాదం చేస్తూ తన మాటలతో అభిమానులను ఉత్సాహపరిచారు. వరంగల్ నగరానికి హీరోయిన్ రాక సందర్భంగా వరంగల్ సబ్ డివిజన్ ఏఎస్పి శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా షాపింగ్ మాల్ యజమాన్యం ప్రైవేట్ గా ప్రత్యేక బౌన్సర్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రజలకు ఆర్ఎస్ బ్రదర్స్ యజమాన్యం ప్రత్యేక ఆఫర్ల తో పాటు కూపన్ల ను అందజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సీఎంఆర్ యజమాన్యం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి ఆలయ అభివృద్ధికి సహకరిస్తా... ఎమ్మెల్యే





**ఆమనగల్లు, మహా:** దశాబ్దాల చరిత్ర కలిగిన మైసిగండి మైసమ్మతల్లి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని,ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని మైసిగండి మైసమ్మ తల్లి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చరణలతో రెండో రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలతో కొనసాగుతున్న జాతర మహోత్సవాల లో గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వేద పండితుల ఆశీర్వచనం, తీర్థ ప్రసాదం స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖశాంతులతో వెలగాలని అన్నారు.జాతర మహోత్సవాలకు విచ్చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర ఉత్సవాలను దిగ్విజయంగా ముగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ ఆర్.లక్ష్మి శిరోళి పంతు నాయక్, ఆలయ ఈవో స్నేహ లత, ఆర్.పి భాస్కర్ జ్యోతి, ఆలయ సిబ్బంది యాదగిరి, అమూల్య పాటి, సంతోష్ శర్మ, భాను ప్రకాష్ వెంకటరమణ, బిచ్చ నాయక్, శ్రీ రాములు, ఆలయ సిబ్బంది, కృష్ణా, చంద్రయ్య, రాములు, శ్రావణ్, శ్రీనివాసులు, మహేష్, రవి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

### సైబర్ క్రైమ్ డి.ఎస్.పి కలకోటగిరి కుమార్



**హన్మకొండ మహా;** సైబర్ జాగరూకత దినోత్సవం లో భాగంగా తెలంగాణా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, కమీషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్, వరంగల్ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కలకోట గిరి కుమార్ తో పాటు సైబర్ క్రైం సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ఉదయం హన్మకొండ నగరంలోని వివిధ ప్రాంతాల్లోని మార్నింగ్ వాకర్స్ కు, అలాగే మధ్యాహ్నం సికేఎం కళాశాల ఎఫ్ఎంఎం సంస్థ, తో పాటు సుబేదారి లోని అసుంత భవన్, యందు, సాయంత్రం ఏకశిలా పార్క్ లో సీనియర్ సిటిజెన్స్ కు సైబర్ నేరాల పై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా గిరి కుమార్ కలకోట మాట్లాడుతూ నకిలీ పెట్టుబడులు ఐన స్టాక్స్, ట్రేడింగ్ పేరిట మోసాలు, డిజిటల్ అరెస్టు, లోన్ యాప్స్, సైబర్ కాల్స్, ఏపికే ఫైల్స్ పీఎం కిసాన్ యోజన, ఎస్బిఐ యోనో, ఆర్టిఏ చలాన్ పేరిట సోషల్ మీడియా ప్రకటనలకు సంబంధించి క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలతో డబ్బులు స్వాహా చేస్తున్న విధానాన్ని వారికి క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా ఫోటోలు మార్ఫింగ్ చేసి నేరాలకు పాల్పడుతున్న తీరు పై అవగాహన కొరియర్ సంస్థ నుండి ఫోన్ కాల్స్ మొదలగు అంశాలతో జరిగే మోసలా విధానం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించారు. ఒకవేళ సైబర్ నేరం బారిన పడితే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 కు లేదా సైబర్ క్రైం వెబ్ సైట్ www.cybercrime.gov.in పోర్టల్ నందు రిపోర్టు చేసే విధానం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలను మరింత చైతన్యవంతులను చేసి సైబర్ జాగరూకత దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి



**మొయినాబాద్ మహా :** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సైబర్ నేరాలు, మత్తుపదార్థాల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి, సెక్టార్ ఎస్సై కిషన్ సింగ్, ఎస్సై నయీముద్దీన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు నిషేధిత మత్తుపదార్థములకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల మత్తులో యువత జీవితాలు పాడు చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసలై కొంతమంది యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలు వినియోగించడం ద్వారా నేరుగా మెదడు, కేంద్రనాడి, వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు. వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపై దుష్ప్రభావాలు చూపుతాయని విద్యార్థులకు ఆయన సూచించారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పనితీరు మందగించే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలు రవాణా చేసిన వినియోగించిన చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. కొత్త ఎత్తుగడలతో ఎవరు ఊహించిన విధంగా సైబర్ నేరగాలు పంజా విసురుతున్నారని డిజిటల్ అరెస్టు, ఆన్లైన్ పెట్టుబడులు, పార్ట్ టైం ఉద్యోగాల పేరుతో ఆశచూపి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానిత లింకులను తెరవద్దని అపరిచితులకు ఓటీపీలు బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వద్దని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన భీమ్ భరత్



**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించి. ఇంటి నిర్మాణ పనులను భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ సొంతిల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించిందని, ఈ విడతల్లో సొంత స్థలం ఉన్న వారికి మాత్రమే కేటాయిస్తోందని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా లక్ష రూపాయలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. బీసీ, మైనారిటీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల సాయం అందిస్తుందని ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణం కోసం 6 లక్షల రూపాయలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల రూపాయలు ఇతరులకు 5 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్రంలోని మహిళలు ఆనందంగా ఉంటే రాష్ట్రం బాగుంటుందని అందుకే ఇందరమ్మ ఇళ్ల పట్టాలను మహిళల పేరుమీద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు నిరంజన్ గౌడ్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కరణ్, గణేష్, జై రాంరెడ్డి, కేబుల్ రాజు, చిలుకూరు రాజు, విఠల్ యాదవ్, ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియంలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి





### నగర మేయర్ గుండు సుధారాణి

**హన్మకొండ మహా;** హనుమకొండ నగరంలోని జేఎన్ ఎస్ స్టేడియం లో బల్దియా ఆధ్వర్యంలో చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం జే ఎన్ ఎస్ స్టేడియం తో పాటు 49 వ డివిజన్ లలో వరద ప్రభావం తో దెబ్బతిన్న ప్రాంతాలలో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జే ఎన్ ఎస్ స్టేడియం లో సందర్శించిన తరుణం లో మేయర్ మాట్లాడుతూ బల్దియా తరపున స్టేడియం లో ఫ్లోరింగ్ లైటింగ్ గ్రావెల్ పనులను పూర్తి చేయాలని ఆర్మీ అగ్నివీర్ ర్యాలీ నీ దృష్టి లో ఉంచుకొని పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. బల్దియా పరిధిలోని 49 వ డివిజన్ ప్రగతి నగర్, రామకృష్ణ కాలనీ తార గార్డెన్ ప్రాంతాలు ముంపు కు గురికాకుండా చర్యలు చేపట్టాలని డివిజన్ లో శాశ్వత ప్రాతిపాదికన భవిష్యత్తులో మంపునకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇందుకోసం నాలా లను నిర్మించడం , ఎప్పటికపుడు డ్రైన్ లలో చెత్త లేకుండా (డిసిల్టింగ్) తొలగించడం ర్యాంప్ లను తొలగించడం తో పాటు వరద ప్రభావానికి దెబ్బతిన్న అంతర్గత రోడ్ల కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వరద ముంపు శాశ్వత పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ మానస రాంప్రసాద్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి వై ఎస్ ఓ అశోక్ ఆర్మీ మేజర్ గురుదయాల్ సింగ్ ఈ ఈ లు రవి కుమార్ మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ సారంగం సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ లు విజయ లక్ష్మీ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### శంషాబాద్ అడిషనల్ డిసిపి, పూర్ణచంద్ర



**రాజేంద్రనగర్, మహా :** సైబర్ జాగ్రుత్త దివస్ కార్యక్రమంలో భాగంగా గురువారం శంషాబాద్ అడిషనల్ డిసిపి పూర్ణచంద్ర ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం కాచారం గ్రామ పరిధిలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ లో సైబర్ క్రైమ్ నేరాల పై విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డిసిపి పూర్ణచంద్ర సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయింది. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నరాని అయిన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయి, యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులుమీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయులు, విద్యార్థులు శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్, సీఐ నరేందర్ రెడ్డి, బాలరాజు, దుర్గ ప్రసాద్ సైబర్ క్రైమ్ సీఐ, సాదత్ అలీ ఎస్సై, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు మండలం అకుతోట పల్లి గ్రామ పరిధిలోని ఎన్.డీ.టీ కాటన్ ఇండస్ట్రీస్ లో (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా గురువారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, పల్లె జంగయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. రైతుల ప్రయోజనార్థం ఈ కేంద్రం ద్వారా పత్తిని కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) కే కొనుగోలు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా యాట గీత నర్సింహా మాట్లాడుతూ..రైతులు మధ్యవర్తుల జోలికి పోకుండా నేరుగా సీసీఐ కేంద్రంలో పత్తిని విక్రయిస్తే నష్టాలు తప్పి, సరైన లాభాలు పొందవచ్చు. పత్తి నాణ్యతను కాపాడుకుంటూ తేమ శాతం తగ్గిన తరువాతే తేవాలని" సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి పత్తి మార్కెట్లలో పారదర్శక వ్యవస్థను అమలు చేస్తున్నదని ఆమె తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే అధికారులు స్పందిస్తారని భరోసా ఇచ్చారు.

## డ్రగ్స్ మోతాదు మించి ఎక్కువ తీసుకోవడంతో యువకుడు మృతి

### ఒకే రూమ్ లో ఉంటున్న మృతుడితోపాటు మరో ముగ్గురికి డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్

**రాజేంద్రనగర్ మహా ;** శివరాంపల్లి కెన్ వర్త్ అపార్ట్మెంట్ లో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. శివరాంపల్లి కెన్ వర్త్ అపార్ట్మెంట్లోని ఫ్లాట్ నెంబర్ 805లో అహ్మద్ అల్లీ అతని స్నేహితుడు మరో ఇద్దరు యువతులు లివింగ్ రిలేషన్ షిప్ లో నివసిస్తున్నారు. బుధవారం రాత్రి నలుగురు కలిసి పార్టీ చేసుకున్నారు. అహ్మద్ అల్లీ ఉలుకు పలుకు లేకుండా పడి పోయాడు. అహ్మద్ అల్లీ (28) చనిపోయాడనుకోని కేకలు వేయడంతో స్థానికులకు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడితోపాటు మరో ముగ్గురికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. ముగురికి ఫాస్ట్ గా తేలింది. అధిక మోతాదులో డ్రగ్స్ తీసుకోవడం వల్ల అహ్మద్ అల్లీ చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్




**రాజేంద్రనగర్, మహా ;** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు గురువారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ నుంచి కళ్లకు గంతలు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ మాట్లాడుతూ స్కాలర్ షిప్స్,ఫీజు రీయంబర్స్ బకాయిలు వేంటనే విడుదల చేసి,శాశ్వత పరిష్కారం చూపాలి. రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ పూర్తిగా ప్రభుత్వ భాద్యత, వాటిని ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి. విడుదల చేయకుండా కాలయాపన చేయడం తగదన్నారు.కమిటీ వేసి అధ్యయనం చేయడం ఆహ్వానించదగ్గ విషయమే కానీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వం చూపాలని కే వై ప్రణయ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఫీజులను విడుదల చేయలేదు. కమిటీలు పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం ఫీజులు బకాయిలు విడుదల కోసం శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. అధ్యయనం చేసి, నిర్ణయిస్తామని చెప్పడం అంటే పూర్తిస్థాయిలో ప్రభుత్వం తమ భాద్యత నుండి తప్పుకోవడమే అన్నారు. తక్షణమే ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, తరుణ్, సతీష్, సాయి,కిరణ్,ఇస్మాయిల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### విధుల పట్ల ఎలాంటి అలసత్వం వహించరాదు : డిఎంహెచ్ఓ



**ఆమనగల్లు,మహా:** వైద్య సిబ్బంది విధులకు విధిగా హాజరు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని లలితాదేవి ఆదేశించారు. గురువారం ఆమె ఆమనగల్లు ప్రభుత్వాసుపత్రిని కందుకూరు డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ గీత తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రాయింగ్ ఆఫీసర్ మైమున,మంజులాదేవి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి నాగరాజు,డెంటల్ వైద్యాధికారి జయశ్రీ,నర్సింగ్, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు పి.హెచ్.సిలో నమోదైన విషజ్వరాల కేసులు, అందించిన చికిత్స గురించి ఆరా తీశారు.అదేవిధంగా ఓ.పి,ఐ.పి, గర్భిణి స్త్రీలకు సంబంధించిన రికార్డులు, కుక్క,పాము, కోతి కాట్లకు సంబంధించిన వ్యాక్సిన్ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ట్రామా కేర్, గర్భిణీల డెలివరీకి, ఎమ్.సి.హెచ్ , ప్రమాదాలకు గురైనవారికి చికిత్సలపై గర్భిణీలకుఅందించే చికిత్స గురించి ఆరా తీశారు. సిహెచ్ సి నూతన భవన నిర్మాణ పనులపై అడిగి తెలుసుకున్నారు.. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగితెలుసుకుని పాము కాటు, కుక్క కాటు, కోతి కాటు కు అందుబాటులో ఉన్న మందులను వారుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాల నేపధ్యంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాలు, శ్వాసకోశ వ్యాధులు మరియు సీజనల్ వ్యాధులు ప్రభలకుండ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పీహెచ్సీలో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విధుల పట్ల ఎలాంటి అలసత్వం వహించరాదని ఆదేశించారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించిప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని ఆదేశించారు. పి హెచ్ సి లో కుక్కకాటు, పాము , కోతికాటుకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని డిఎంహెచ్ఓ డాక్టర్ లలిత సూచించారు. ఆసుపత్రిని సందర్శించిన సమయంలో ఆయన వెంట జిల్లా ప్రోగ్రాం అధికారి అక్రమ్, డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమునబేగం,వైద్యులు మంజులాదేవి,నాగరాజు, డెంటల్ వైద్యాధికారి జయ శ్రీ, హెడ్ నర్స్ ఏసుమణి, నర్సింగ్ ఆఫీసర్లు సునీత,దేవేందర్,సాయి లక్ష్మి,కృష్ణ లీల,మధు,ఫార్మాసిస్ట్ ఇందిర, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, మునీర,గుజ్జరి శ్రీను,గోపాల్ రెడ్డి, హనుమంతు ఉన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా కుట్టు మిషన్ల పంపిణీ

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, మహా ;** మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 200 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి పథకం నియోజకవర్గంలో పేదరికంలో ఉన్న మైనారిటీ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఈ కుట్టు మిషన్ల పంపిణీ ఉపకరిస్తుందన్నారు. మహిళలు వృత్తి నైపుణ్యాలను పెంచి, సొంత కాళ్లపై నిలబడేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ లో 200 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు స్వయంగా ఎదగడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయి. ప్రతి మహిళా ఆర్థికంగా స్థిరపడాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ అధికారి నవీన్ రెడ్డి, , పలువురు కార్పొరేటర్లు, అధికారులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమీషనర్ బి. శరత్ చంద్ర



**గండిపేట,మహా:** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ వెస్టిండ్ కాలనీ, 14 వ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ పనుల ప్రక్రియను గురువారం కమిషనర్ బి. శరత్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు నాళాల ను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఎటువంటి సమస్యలు లేకుండా సిబ్బంది ద్వారా పనులు చేపడుతామన్నారు. అంతే కాకుండా కార్పొరేషన్ లోని ప్రజలు కూడా తమ కాలనీలలో నెలకొన్న సమస్యలను మరియు అభివృద్ధి పనులను మా దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు వెంకట్ రెడ్డి, శానిటేషన్ జవాన్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాండ్ బంగారం.. మూడు రెట్లు లాభం!



బంగారంపై పెట్టుబడులంటే అందరికీ ఆసక్తి ఉంటుంది. కానీ లోహం రూపంలో పసిడిని కొనడం కొందరికి ఇష్టం ఉండదు. అలాంటివారి కోసం పెట్టుబడి అవకాశంగా ప్రభుత్వం తీసుకొచ్చినదే సావరిన్ గోల్డ్ బాండ్స్ పథకం (SGB). అలా సావరిన్ గోల్డ్ బాండ్స్ 2017-18 సిరీస్ VIలో పెట్టుబడిపెట్టినవారికి ఇప్పుడు మూడు రెట్లకు పైగా లాభం వస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) గ్రాముకు రూ.12,066 తుది రిడంప్షన్ ధరను ప్రకటించింది. అంటే 8 సంవత్సరాల కాలంలో 317 శాతం లాభం అన్నమాట. 2017 అక్టోబర్‌లో గ్రాముకు రూ.2,945 వద్ద జారీ చేసిన బాండ్లు ఇప్పుడు రూ.9,171 లాభాన్ని ఇచ్చాయి. దీనికి ఆర్నెళ్లకోసారి చెల్లించే 2.5% వార్షిక వడ్డీ అదనం. 2025 అక్టోబర్ 31, నవంబర్ 3, 4 తేదీల్లో ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రచురించిన బంగారం సగటు ముగింపు ధర (999 స్వచ్ఛత) ఆధారంగా రిడంప్షన్ ధరను నిర్ణయించారు. బంగారం దిగుమతులను తగ్గించడంతోపాటు.. పసిడిపై పెట్టుబడులను డిజిటల్‌వైపు మళ్లించే లక్ష్యాలతో తీసుకొచ్చిందే సావరీన్ గోల్డ్ బాండ్ పథకం. పసిడిపై పెట్టుబడులను డిజిటల్ రూపంలోకి మళ్లించడంలో కేంద్రం ఒక విధంగా సక్సెస్ అయింది. కానీ, బంగారం దిగుమతులు మాత్రం తగ్గలేదు. ఎస్‌జీబీలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ హామీతో కూడిన సాధనం కావడంతో పెట్టుబడులకు ఎక్కువ మంది ఆసక్తి చూపించారు. దీంతో ఎస్‌జీబీల రూపంలో ప్రభుత్వంపై చెల్లింపుల భారం పెరిగిపోయింది. దీంతో సావరిన్ గోల్డ్ బాండ్ల జారీని ప్రభుత్వం నిలిపేసింది. కాగా సావరిన్ గోల్డ్ బాండ్స్ (SGB) 2017-18 సిరీస్ IVలో పెట్టుబడిపెట్టినవారు గత అక్టోబర్‌లో తుది రిడంప్షన్‌ను అందుకున్నారు. ఆ సిరీస్ బాండ్లకు ఆర్బీఐ గ్రాముకు రూ.12,704 తుది రిడంప్షన్ ధరను ప్రకటించింది. 2017-18 సిరీస్ IV మదుపరులు 8 ఏళ్ల కాలంలో 325 శాతం రాబడిని పొందారు.



## అమెరికా టెక్ కంపెనీలపై నిషేధం విధిస్తే..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌లో సర్వీసులు అందిస్తున్న యూఎస్ టెక్నాలజీ కంపెనీలపై నిషేధం విధించే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. దాంతో వ్యాపార వర్గాలు, టెక్ నిపుణుల్లో ఆందోళన మొదలైంది. ఈ ముప్పును దృష్టిలో ఉంచుకుని భారతదేశం తన సాంకేతిక స్వావలంబన (టెక్ రెసిలెన్స్)ను బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని ఆర్‌పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా, జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు నొక్కి చెప్పారు. ఆర్‌పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లోని వివరాల ప్రకారం.. 'అమెరికా టెక్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించకుండా ట్రంప్ ఇండియాలో ఎక్స్, గూగుల్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ చాట్‌జీపీటీ వంటి వాటిని నిషేధిస్తే.. పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించండి. దీనికన్నా భయంకరమైంది లేదు! ఈ పరిణామాల నేపథ్యంలో భారత్‌కు ప్లాన్ బీ ఏమిటో ఆలోచించండి' అని తెలిపారు. గోయెంకా అభిప్రాయాన్ని జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు సమర్థిస్తూ 'నేను అంగీకరిస్తున్నాను. మనం అప్లికేషన్ స్థాయికి మించి అధికంగా టెక్నాలజీపై ఆధారపడుతున్నాం. ఆపరేటింగ్ సిస్టమ్స్, చిప్స్, ఫ్యాబ్స్.. అన్ని విభాగాల్లో యూఎస్ టెక్నాలజీపై ఆధారపడడం పెరుగుతోంది. దీని పరిష్కరించాలంటే 10 సంవత్సరాల నేషనల్ మిషన్ ఫర్ టెక్ రెసిలెన్స్ అవసరం' అని చెప్పారు. గోయెంకా పోస్ట్‌పై నెటిజన్ల నుంచి భిన్నమైన స్పందనలు వచ్చాయి. భారత్ నుంచి అమెరికా టెక్ కంపెనీలు అగ్రశ్రేణి ప్రతిభను ఆకర్షించడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ సమస్యను కేవలం యాప్‌లపై ఆధారపడటంలా కాకుండా టాలెంట్ సప్లై చైన్‌గా చూడాలని ఒక యూజర్ అన్నారు. మరో యూజర్.. ట్రంప్ భారతదేశం వంటి పెద్ద టెక్ మార్కెట్‌పై ఆంక్షలు విధించేంత మూర్ఖుడు కాదని, ఇది జరిగే అవకాశం లేదన్నాడు.

## 42 ఏళ్లు.. ఇండియాలో మూడు కోట్ల సేల్స్!





మారుతి సుజుకి ఇండియా.. భారతదేశంలో మూడు కోట్ల యూనిట్ల సేల్స్ సాధించింది. దీంతో అమ్మకాల్లో అరుదైన మైలురాయి చేరుకున్న మొట్టమొదటి ప్యాసింజర్ వెహికల్స్ తయారీదారుగా రికార్డ్ క్రియేట్ చేసింది. 1983 డిసెంబర్ 14న తన మొదటి మారుతి 800 డెలివరీ చేసిన కంపెనీ 42 ఏళ్లలో ఈ విజయాన్ని సొంతం చేసుకుంది. మారుతి సుజుకి తన మొదటి కోటి యూనిట్లను విక్రయించడానికి 28 సంవత్సరాల 2 నెలల సమయం పట్టింది. రెండవ కోటి యూనిట్లను 7 సంవత్సరాల 5 నెలల్లో సాధించగా.. ఇటీవలి కోటి యూనిట్లను విక్రయించడానికి 6 సంవత్సరాల 4 నెలలు మాత్రమే పట్టింది. ఇందులో ఆల్టో అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్. మొత్తం 3 కోట్ల అమ్మకాల్లో.. 47 లక్షల కంటే ఎక్కువ సేల్స్ ఆల్టో పొందగా, వ్యాగన్ ఆర్ 34 లక్షల కంటే ఎక్కువ అమ్మకాలను సొంతం చేసుకుంది. స్విఫ్ట్ 32 లక్షల యూనిట్ల సేల్స్ సాధించింది. ఆ తరువాత స్థానాల్లో బ్రెజ్జా.. ఫ్రాంక్స్ కూడా ఉన్నాయి. కంపెనీ ప్రస్తుతం ఇండియన్ మార్కెట్లో మొత్తం 19 వాహనాలను విక్రయిస్తోంది. వివిధ పవర్‌ట్రెయిన్ & ట్రాన్స్‌మిషన్ ఎంపికల ఆధారంగా తీసుకుంటే.. దేశంలో మొత్తం 170 కంటే ఎక్కువ వేరియంట్‌లు అమ్మకానికి ఉన్నాయి.


## అనిల్ అంబానీకి ఈడీ సమన్లు



**న్యూఢిల్లీ:** బ్యాంకు మోసం, మనీలాండరింగ్ కేసులో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి సమన్లు జారీ చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)రుణ మోసం కేసులో విచారణ కోసం నవంబర్ 14న విచారణకు రావాలని అనిల్ అంబానీని ఆదేశించింది. అనిల్ అంబానీని ఇదివరకే గత ఆగస్టులో ఈడీ ఓసారి విచారణకు పిలిచి ప్రశ్నించింది. అప్పుల్లో కూరుకుపోయిన అనిల్ అంబానీ గ్రూప్ సంస్థలపై ఇప్పటికే ఈడీ, సీబీఐ, సెబీ విచారిస్తున్నాయి. ఈ వారం ప్రారంభంలోనే రిలయన్స్ గ్రూప్ సంస్థలకు చెందిన దాదాపు రూ .7,500 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. వీటిలో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు చెందిన 30 ఆస్తులు, అధార్ ప్రాపర్టీ కన్సల్టెన్సీ, మోహన్ బీర్ హైటెక్ బిల్డ్, గమేసా ఇన్వెస్ట్ మెంట్ మేనేజ్ మెంట్, విహాన్ 43 రియల్టీ, కాంపియన్ ప్రాపర్టీస్ తో ముడిపడి ఉన్న ఆస్తులు ఉన్నాయని ఈడీ అధికారులు తెలిపారు. రూ.17,000 కోట్ల బ్యాంక్ రుణాలు దారి మళ్లించినట్లు అనిల్ అంబానీ సంస్థలు ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సీబీఐ, సెబీతో పాటు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ కూడా రంగంలోకి దిగింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్, సీఎల్ఈ ప్రైవేట్ లిమిటెడ్ తో సహా పలు గ్రూప్ కంపెనీల ద్వారా నిధుల మళ్లింపుపై కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దర్యాప్తును ప్రారంభించింది.



# దేశం-విదేశం
NATIONAL-INTERNATIONAL





## చర్చలు విఫలమైతే యుద్ధమే..
### పాక్ రక్షణ మంత్రి

**ఇస్లామాబాద్:** పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి మాటల దాడికి దిగారు. ఆఫ్ఘనిస్థాన్‌తో శాంతి చర్చల నేపథ్యంలో ఖవాజా రెచ్చిపోయారు. తమ ఎదుట చాలా ఆప్షన్లు ఉన్నాయంటూ ఆఫ్ఘన్ తాలిబన్లను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. చర్చలు విఫలమైతే తాలిబాన్లతో యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నేడు తుర్కియోలో చివరి దశలో కీలకమైన శాంతి చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ జియో టీవీతో మాట్లాడుతూ..'ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్లతో చర్చలు విఫలమైతే పరిస్థితి మరింత దిగజారిపోతుంది. మాకు చాలా ఎంపికలు ఉన్నాయి. మమ్మల్ని టార్గెట్ చేయాలని చూస్తే మేము కూడా అదే విధంగా స్పందిస్తాం. ప్రత్యక్షంగా మేము యుద్ధంలోకి దిగాల్సి వస్తుంది. ఇలా జరగదని నేను కోరుకుంటున్నా. తాలిబాన్ ప్రభుత్వం సరిహద్దు దాడులను ఆపడానికి దృఢమైన చర్యలు తీసుకునే వరకు ఆఫ్ఘనిస్థాన్‌తో సంబంధాలు సాధారణ స్థితికి తిరిగి రావు. నేను మొత్తం ఆఫ్ఘన్ ప్రభుత్వాన్ని నిందించడం లేదు' అని చెప్పుకొచ్చారు. మరోవైపు.. పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి తాహిర్ ఆంద్రాబీ మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య సానుకూల ఫలితం కోసం ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ మధ్యవర్తిత్వ ప్రక్రియలో పాల్గొంటూనే ఉంటుంది అని ఆయన నొక్కిచెప్పారు. కానీ, ఆఫ్ఘనిస్థాన్ తన భూభాగం నుండి ఉగ్రవాద కార్యకలాపాలను నిరోధించడంపై చర్చలు ఆధారపడి ఉంటాయని హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య మొదటి రౌండ్ చర్చలు అక్టోబర్ 1819 తేదీలలో దోహాలో జరిగాయి. తరువాత అక్టోబర్ 25 నుండి ఇస్తాంబుల్‌లో రెండవ రౌండ్ చర్చలు జరిపారు. తాజాగా మరోసారి చర్చలు జరిపేందుకు రెండు దేశాలు సిద్ధమయ్యాయి. అయితే, కాబూల్ తెహ్రీక్‌ఎతాలిబాన్ పాకిస్తాన్ (TTP)కి వ్యతిరేకంగా నిర్ణయాత్మకంగా వ్యవహరించాలనే పాకిస్తాన్ డిమాండ్లపై ఆఫ్ఘనిస్థాన్ స్పష్టమైన క్లారిటీ ఇవ్వకపోవడంతో చర్చలు విఫలమవుతున్నాయి.

## దేశాధ్యక్షురాలిపై లైంగిక వేధింపులు..



**మెక్సికో:** ఆమె సాదాసీదా మహిళకాదు. సాక్షాత్తూ ఓ దేశాధ్యక్షురాలు. అయినా ఆమెపైనే లైంగిక వేధింపులు ఆగలేదు. ప్రజలతో కరచాలనం చేస్తుండగా.. అగంతకుడు వెనక నుంచి ఆమెపై చేతులు వేసి ముద్దు పెట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ షాకింగ్ ఇన్సిడెంట్‌తో కంగుతిన్న దేశాధ్యక్షురాలు ఆందోళనకు గురయ్యారు. వెంటనే 'డోంట్ వర్రీ' అంటూ.. నిందితుడిపై ఆగ్రహంతో రగిలిపోతున్న తన వ్యక్తిగత సిబ్బందికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఏం జరిగిందంటే? మిచోకాన్ రాష్ట్రం ఉరుఆపాన్ పట్టణ మేయర్ కార్లోస్ మాంజో రోడ్రిగెజ్ డే ఆఫ్ ది డెడ్ వేడుకల సమయంలో పబ్లిక్ ప్లాజాలో హత్యకు గురయ్యారు. ఈ హత్యకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ స్థానికులు రోడ్ల మీదకు వచ్చారు. ప్రజలకు రక్షణ కల్పించలేదని అసమర్థపు ప్రభుత్వం అంటూ ఆందోళన చేపట్టారు. ఆందోళన కారుల్ని శాంతింపజేసి, తగు రక్షణ చర్యలు చేపట్టేందుకు మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మంగళవారం మిచోకాన్ రాష్ట్రంలో బహిరంగంగా పర్యటించారు. మెక్సికో సిటీ కేంద్రంలో ప్రజలతో కరచాలనం చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి ఆమెను వెనుక నుంచి పట్టుకుని ముద్దుపెట్టేందుకు ప్రయత్నించాడు. ఆ వ్యక్తి ఆమెను అసభ్యంగా తాకినట్లు వెలుగులోకి వచ్చిన వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఊహించని పరిణామంపై అధ్యక్షురాలు కూల్‌గా హ్యాండిల్ చేశారు. అతన్నిపక్కకి తోసేస్తూ డోండ్ వర్రీ అంటూ వ్యక్తిగత భద్రతా సిబ్బందిని అలెర్ట్ చేశారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది నిందితుణ్ని వెనక్కి లాగారు. ఈ ఘటన ప్రెసిడెన్షియల్ గార్డ్ లేకపోవడం వల్ల భద్రతా లోపాలు ఉన్నాయన్న విమర్శలకు దారితీసింది. గడిచిన మూడేళ్లలో మెక్సికోలో ఆరుగురు మేయర్‌లు దారుణ హత్యకు గురయ్యారు. తాజాగా మిచోకాన్ రాష్ట్రం ఉరుఆపాన్ పట్టణ మేయర్ కార్లోస్ మాంజో రోడ్రిగెజ్ డే ఆఫ్ ది డెడ్ వేడుకల సమయంలో పబ్లిక్ ప్లాజాలో హత్యకు గురయ్యారు. ఈ హత్యకు ప్రధాన కారణం మేయర్ కార్లోస్ దేశంలో మాదకద్రవ్యాల సరఫరాను అరికట్టాలని పలు మార్లు నినదించారు. అందుకే నిందితులు కార్లోస్‌ను హతమార్చినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు బహిరంగంగా పర్యటించారు.

## రెండో సరోగసీ బిడ్డపై సమీక్షించనున్న సుప్రీం



**న్యూఢిల్లీ:** రెండో దఫా సరోగసీ ద్వారా బిడ్డ ను కనేందుకు చట్టం అడ్డు తగులుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని పరిశీలించేందుకు సుప్రీంకోర్టు ముందుకొచ్చింది. ఇప్పటికే సాధారణంగా లేదా దత్తత లేదా సరోగసీ ద్వారా భార్యాభర్తలకు ఒక బిడ్డ ఉంటే మరో బిడ్డను సరోగసీ ద్వారా పొందేందు కు చట్టం ఒప్పుకోదు. దీంతో రెండో బిడ్డ నూ సరోగసీ ద్వారా కనేందుకు అవకాశం ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను పరిశీ లించేందుకు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం అంగీకారం తెలిపింది. పౌరుల సంతాన భాగ్య హక్కు లను ప్రభుత్వాలు ఏ విధంగా సరోగసీ వంటి చట్టాల ద్వారా అడ్డుకోగలవు? అనే కోణంలో కేసును పరిశీలించాలని ధర్మా సనం నిర్ణయించింది. అయితే జనభారతంగా దేశం మారిన నేపథ్యంలో అధిక సంతా నం కట్టడి ఉద్దేశంతోనే ప్రభుత్వాలు ఇలా రెండో సరోగసీ బిడ్డకు అడ్డు చెబుతున్నా యని, ఈ కోణంలో తాము ప్రభుత్వంతో ఏకీభవిస్తున్నామని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. అయితే పౌరుల వ్యక్తిగత జీవితాలు, తమ వారసుల పుట్టుక నిర్ణయాలపై ప్రభుత్వం జోక్యం చేసుకోజాలదని లాయర్ వాదించారు.

## ఎన్నికల వేళ ఏకమైన వామపక్షాలు
### నేపాల్‌లో జట్టుకడుతున్న 10 పార్టీలు





**కాఠ్మండు:** నేపాల్‌లో మార్చి ఐదో తేదీన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా 10 లెఫ్ట్ పార్టీలు విలీనం కావాలని నిర్ణయించుకున్నాయి. విలీనం కాబోతున్న పార్టీల్లో సీపీఎన్(మావోయిస్ట్ సెంటర్), సీపీఎన్(యునిఫైడ్ సోషలిస్ట్) సైతం ఉన్నాయి. కాఠ్మండులోని భ్రికుతిమండప్‌లో బుధవారం ఈ మేరకు పది పార్టీలకు చెందిన కీలక నేతలు హాజరయ్యారు. నేపాల్‌లో దశబ్దాల తరబడి పోరాడిన మావోయిస్ట్ సెంటర్ పార్టీ ఇకపై విలీనం తర్వాత తన పేరులోని మావోయిస్ట్ అనే పదాన్ని తొలగించుకోనుంది. దేశంలో అవినీతి, వారసత్వ రాజకీయలు, రాజకీయ అస్థిరతలతో విసిగిపోయిన జెన్ జెడ్ యువత సారథ్యంలో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ ధాటికి ప్రభుత్వం కుప్పకూలడం తెల్సిందే. ఇదే ఊపులో జెన్ జెడ్ సారథ్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడితే తమ ఉనికి ప్రశ్నార్థకమవుతుందన్న అంచనాలతో 10 లెఫ్ట్ పార్టీలు ఇలా ఒకే రాజకీయ పార్టీగా అవతరిస్తుండటం గమనార్హం. కొత్త పార్టీకి నేపాలీ కమ్యూనిస్ట్ పార్టీ అని పేరు పెట్టనున్నారు. ఎన్నికల చిహ్నంలో ఐదు నక్షత్రాల గుర్తు ఉండనుంది. సీపీఎన్ నేత, మాజీ ప్రధానమంత్రి పుష్పకమల్ దహాల్ ప్రచండ కొత్త పార్టీకి కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారు.

## పిచ్చి పని.. బ్రెజిలియన్ మోడల్ ఆశ్చర్యం



**న్యూఢిల్లీ:** హర్యానా 'ఓట్ చోరీ' ఆరోపణల సందర్భంగా రాహుల్ గాంధీ చూపిన ఫొటోపై బ్రెజిలియన్ మోడల్ లారెస్సా స్పందించారు. అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితాలో ఈ మోడల్ ఫొటోతో ఏకంగా 22 పేర్లు నమోదై ఉన్నాయని రాహుల్ గాంధీ బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. భారతీయ ఎన్నికల జాబితాలో ఓ బ్రెజిలియన్ మోడల్ ఫొటో ఉండటం ఏమిటని ఆయన ప్రశ్నించారు కూడా. ఈ నేపథ్యంలో లారెస్సా ఎక్స్ వేదికపై స్పందించారు. రాహుల్ ఆరోపణలపై బ్రెజిలియన్ మోడల్ లారిస్సా స్పందిస్తూ ఇది నమ్మశక్యంగా లేదని అన్నారు. తన వాదనను ఆమె 'ఎక్స్'లో ఒక వీడియో పోస్టు చేస్తూ వివరించారు. భారతదేశంలో ఎన్నికల ప్రయోజనాల కోసం తన చిత్రాన్ని దుర్వినియోగం చేయడంపై ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆ వీడియోలో ఆమె పోర్చుగీస్ భాషలో మాట్లాడుతూ 'గైస్, నేను మీకు ఒక జోక్ చెబుతాను... ఇది చాలా విచిత్రమైనది.. వారు నా పాత ఫోటోను ఉపయోగించారు. అది నా చిన్నప్పటిది. భారతదేశంలో ఓటు వేయడానికి నా ఫోటోను వాడారు. ఒకరితో ఒకరు పోరాడేందుకు నన్ను భారతీయురాలిగా చిత్రీకరించారు. ఎంత పిచ్చి పనో చూడండి' అని అన్నారు. ఈ వీడియోలో లారిస్సా.. ఒక రిపోర్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో తనను భారతదేశ ఎన్నికల్లో ఓటు వేయడం గురించి అడిగారని వెల్లడించారు. ఇదేవిధంగా తన స్నేహితుడొకరు ఇదే ఫోటోను పంపారన్నారు. ఇది 'నమ్మశక్యం కానిది', 'వింతైనది' అని ఆమె పేర్కొన్నారు. కాగా బ్రెజిలియన్ మోడల్ లారిస్సా పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది.



## క్యాన్సర్‌తో పోరాటం.. కేజీఎఫ్ నటుడు కన్నుమూత

కన్నడ నటుడు, కేజీఎఫ్ ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూశారు. కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గురువారం తుదిశ్వాస విడిచారు. కన్నడలో అనేక సినిమాలు చేసిన హరీశ్.. కేజీఎఫ్ మూవీలో చాచా అనే ముస్లిం వ్యక్తిగా నటించారు. ఈ సినిమాతో మంచి గుర్తింపు వచ్చింది. కేజీఎఫ్ రెండో పార్ట్ రిలీజయ్యే సమయానికి ఆయనకు థైరాయిడ్ క్యాన్సర్ ఉన్నట్లు తేలింది. క్యాన్సర్‌తో పోరాటం చూస్తుండగానే క్యాన్సర్ ముదిరి నాలుగో స్టేజీకి చేరింది. ఈ మహమ్మారి కారణంగా అతడు బక్కపలుచగా మారిపోయారు, కానీ, పొట్టభాగం మాత్రం ఉబ్బిపోయింది. చికిత్స చేయించుకోవడానికి రూ.70 లక్షలు అవుతాయని.. ఎవరైనా సాయం చేయండంటూ ఆగస్టులో మీడియా ముందుకు వచ్చారు. ఈ క్రమంలోనే హీరో ధ్రువ్ సర్జా తనకు తోచిన సాయం చేశారు. గతంలో యష్ కూడా సాయం చేశారు. ఇకపోతే హరీశ్ రాయ్.. ఓం, రాజ్ బహదూర్, దండుపాల్య, సంజు వెడ్స్ గీత వంటి పలు చిత్రాల్లో నటించారు.



## రష్మిక- విజయ్ పెళ్లి.. అప్పుడే డేట్, వేదిక ఫిక్స్!

టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజ్ ఉన్న జంటల్లో వీరిద్దరు ముందు వరుసలో ఉంటారు. వీళ్లు ఎక్కడా కనిపించినా సరే డేటింగ్ వార్తలు పుట్టుకొస్తాయి. చాలాసార్లు ఈ జంటపై రూమర్స్ వినిపించినా అస్సలు పట్టించుకోలేదు. అంతేకాదు ఎప్పుడు వాటిపై స్పందించలేదు కూడా. అలాంటిది ఇటీవలే వీరిద్దరికి ఎంగేజ్‌మెంట్ అయినట్లు వార్తలొచ్చాయి. ఈ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి అఫీషియల్ ప్రకటనైతే రాలేదు. రష్మిక, విజయ్ చేతులకు ఉన్న రింగ్స్ చూసిన ఫ్యాన్స్ మాత్రం ఎంగేజ్‌మెంట్ అయినట్లు ఫిక్సయిపోయారు. అయితే నిశ్చితార్థం గురించి ఇంకా అధికారిక ప్రకటనే రాలేదు. కానీ రష్మిక విజయ్ పెళ్లిపై అప్పుడే చర్చ మొదలైంది. వీరిద్దరు పెళ్లి ఎక్కడ చేసుకుంటారు? సింపుల్‌గానా? ..డెస్టినేషన్ వెడ్డింగా? అని సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తోంది. కొందరైతే పెళ్లి వేదికను కూడా ప్రకటించేశారు. అంతే కాదండోయ్ తేదీ, ముహూర్తం కూడా ఖరారు చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ జంట ఒక్కనున్నారని నెట్టింట పోస్ట్ వైరలవుతోంది.

రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని కోట ఈ గ్రాండ్ వెడ్డింగ్‌కు వేదిక కానుందన్న వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇది ఎంతవరకు నిజమనే మాట పక్కనపెడితే రష్మిక విజయ్ పెళ్లి విషయంలో వారికంటే ఆడియన్సే ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారని తెలుస్తోంది. ఏదేమైనా రష్మిక విజయ్ దేవరకొండ పెళ్లి కోసం టాలీవుడ్ ప్రియులే కాదు.. దక్షిణాది ఫ్యాన్స్ సైతం ఎంతో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


ఇటీవల ఓ టాక్ షోకు హాజరైన రష్మిక తన చేతికి ఉన్న ఉంగరాల గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. వాటిలో ఒకటి చాలా స్పెషల్ అని తెలిపింది. ఆడియన్స్ ఏమనుకున్నా అది నాకు సంతోషమేనని తెలిపింది. దీంతో పరోక్షంగా ఆమె నిశ్చితార్థం అయినట్లు క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాగా.. ప్రస్తుతం రష్మిక నటించిన మూవీ ది గర్ల్‌ఫ్రెండ్ విడుదలకు సిద్ధమైంది. ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీకి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించారు.



## 120 బహదూర్

బాలీవుడ్ నటుడు, దర్శకుడు, నిర్మాత ఫర్హాన్ అక్తర్ లేటెస్ట్ మూవీ '120 బహదూర్'. 1962లో జరిగిన ఇండోచైనా యుద్ధ నేపథ్య కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. నవంబరు 21న థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇందులో ఫర్హాన్ అక్తర్, రాశీఖన్నా లీడ్ రోల్స్ చేశారు. రజనీష్ ఘయ్ దర్శకత్వం వహించారు. మన దేశానికి చెందిన 120 మంది సైనికులు.. ఏకంగా 3000 మంది చైనా సైన్యంతో ఎలా పోరాడారు? ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారనేది '120 బహదూర్' మూవీ స్టోరీ. ట్రైలర్ చూస్తుంటే ఇదివరకే వచ్చిన వార్ బ్యాక్ డ్రాప్ మూవీలా ఆకట్టుకుంటున్నాయి. విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా అలరించేలా ఉన్నాయి.

## అల్లు అర్జున్ లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే..



స్టైలిష్ స్టార్ నుండి ఐకాన్ స్టార్‌గా మారి నేషనల్ అవార్డ్ విన్నర్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ఇప్పుడు ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత హైప్ ఉన్న నటులలో ఒకరుగా నిలిచాడు. ప్రతి సినిమాలో తన స్టైల్, యాటిట్యూడ్, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్నాడు.. పుష్ప: ది రైజ్ తర్వాత దేశవ్యాప్తంగా బన్నీ పేరు మార్మోగిపోతోంది. ఇప్పుడు ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే నిజంగా ఇండస్ట్రీ షాక్ అవుతోంది. ప్రస్తుతం బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో నటించబోతున్నాడు. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అట్లీ మాస్ కమర్షియల్ టచ్, బన్నీ ఎనర్జీ కలిస్తే అది దేశవ్యాప్తంగా హవా చేసే సినిమా అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. కేజీఎఫ్, సలార్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయికి ఎదిగిన దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో అల్లు అర్జున్ జట్టు కట్టబోతున్నాడని సమాచారం. రవణం అనే టైటిల్‌తో దిల్ రాజు మధ్యవర్తిత్వంలో ఈ ప్రాజెక్ట్ డిస్కషన్స్ స్టేజ్‌లో ఉన్నట్లు ఫిలిం నగర్ టాక్. ఈ కాంబినేషన్ వస్తే అది హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. మహేష్ బాబు ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత ఎస్.ఎస్. రాజమౌళి అల్లు అర్జున్‌తో సినిమా చేయనున్నాడనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. 'పుష్ప' రేంజ్‌లో యాక్షన్, రాజమౌళి మేకింగ్ కలిస్తే అది ఇండియన్ సినిమాకు కొత్త ప్రమాణాలు సెట్ చేసే మూవీ అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు. బాలీవుడ్ మాస్టర్ ఫిల్మ్ మేకర్ సంజయ్ లీలా భన్సాలీతో కూడా బన్నీ స్క్రిప్ట్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. పుష్ప తర్వాత వీరిద్దరూ టచ్‌లో ఉన్నారని, భన్సాలీ స్టైల్, అల్లు అర్జున్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే అవార్డ్ రేంజ్ మూవీ అవుతుందని టాక్. ఇక మాస్ ఆడియన్స్‌ను ఉద్దేశించి బోయపాటి శ్రీను దర్శకత్వంలో సరైనోడు 2 రూపుదిద్దుకునే అవకాశముంది. బోయపాటి ఇప్పటికే బేసిక్ ఐడియా రెడీ చేసుకున్నారని, బన్నీ గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారని సమాచారం. అలాగే కొరటాల శివ కూడా బన్నీ కోసం కొత్త స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ఇంకా అధికారిక ప్రకటనలు వెలువడకపోయినా, అల్లు అర్జున్ ఈ లైనప్‌ను ఫైనల్ చేస్తే ఆయన స్థాయి పాన్ ఇండియా మాత్రమే కాదు, గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకోవడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

## మనోజ్ బాజ్‌పేయితో రానా భారీ ప్రాజెక్ట్



బాహుబలి, రానా నాయుడు చిత్రాలతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించుకున్న నటుడు రానా ఒకవైపు సినిమాల్లో నటిస్తునే నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 'స్పిరిట్ మీడియా' అనే పేరుతో బ్యానర్‌ను స్థాపించిన ఈ కుర్ర హీరో పలు చిత్రాలను ఇప్పటికే నిర్మిస్తున్నాడు. అయితే ఈ బ్యానర్ తాజాగా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. బాలీవుడ్‌లో తన మొదటి చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, గ్లోబల్ స్థాయిలో నిర్మించేందుకు రానా సిద్ధమయినట్లు తెలుస్తుంది. ప్రముఖ రచయిత అరవింద్ అదిగ రాసిన సంచలనాత్మక నవల 'లాస్ట్ మాన్ ఇన్ టవర్' ఆధారంగా ఒక సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని రానా నిర్మించబోతున్నాడు. ఈ సినిమాలో మనోజ్ బాజ్‌పేయి కథానాయకుడిగా నటించబోతున్నాడు. ఈ సినిమాకు హాలీవుడ్ దర్శకుడు బెన్ రేఖీ దర్శకత్వం వహించనున్నారు. ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులతో ఈ ప్రాజెక్ట్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని రానా లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తుంది. స్పిరిట్ మీడియా తొలి నిర్మాణ ప్రాజెక్ట్ 'కాంతా' విడుదలకు ముందు జరిగిన ప్రమోషనల్ ఈవెంట్‌లో రానా ఈ సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా రానా మాట్లాడుతూ "సృజనాత్మక ఆలోచనలు కలిగిన రచయితలు, దర్శకులను ప్రోత్సహించడం నా లక్ష్యం. వివిధ భాషల్లోని నిర్మాతలు, క్రియేటర్లతో కలిసి పనిచేస్తూ కొత్త తరహా కథలను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు అందించాలనుకుంటున్నాను" అని తన విజన్‌ను పంచుకున్నారు. 2005లో స్థాపించిన స్పిరిట్ మీడియా ఇప్పటికే కంటెంట్ డెవలప్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్, టాలెంట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో దూసుకుపోతోంది. 'కాంతా'తో పాటు, 'డార్క్ చాకొలెట్', 'సైక్ సిద్ధార్థ్', 'ప్రేమంటే' వంటి ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఈ బ్యానర్‌పై రూపొందుతున్నాయి.

## ఇక స్పీకర్లు బద్దలే..



తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ, బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమైపోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.



## తలైవర్ 173 షురూ

రజనీకాంత్-కమల్‌హాసన్ మళ్లీ కలిసి నటించనున్నారనే వార్తలు కొంత కాలంగా ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ కాంబినేషన్ సెట్ అయింది. అయితే ఇద్దరూ సిల్వర్ స్క్రీన్‌ని షేర్ చేసుకోవడం లేదు. రజనీకాంత్ హీరోగా తన నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌పై కమల్‌హాసన్ ఓ సినిమా నిర్మించనున్నారు. రజనీ నటించనున్న 173వ చిత్రం ఇది. ఈ చిత్రానికి సుందర్. సి దర్శకత్వం వహించనున్నారు. "ఐదు దశాబ్దాల స్నేహం, ఒకరంటే మరొకరికి గౌరవం, అసమానమైన వారసత్వం కలిగిన రజనీకాంత్, కమల్‌హాసన్‌ల గొప్ప కలయికలో రానున్న చిత్రం ఇది. 44 ఏళ్ల రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ అద్భుత ప్రయాణం, రజనీకాంత్ అద్భుత స్క్రీన్ ప్రెజెన్స్, కథను చెప్పడంలో అత్యంత ప్రతిభ గల సుందర్ .సి, కమల్‌హాసన్-ఆర్. మహేంద్రన్‌ల కాంబినేషన్‌లో 'తలైవర్ 173' ఓ గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇచ్చేలా ఉంటుంది. 'అరుణాచలం' తర్వాత 28 ఏళ్లకు రజనీ-సుందర్‌ల కాంబో మళ్లీ కుదిరింది. రెడ్ జెయింట్ మూవీస్ ద్వారా ఈ చిత్రం 2027 సంక్రాంతికి రిలీజ్ కానుంది" అని ఈ చిత్రం టీమ్ ఓ ప్రెస్‌నోట్‌ని షేర్ చేసింది.

## ఓటీటీలోకి అదిరే అభి మూవీ

### ఆసక్తికర విషయం బయటపెట్టిన అనిల్ రావిపూడి

"'గౌతమ్ ఎస్ఎస్‌సీ' సినిమాకి నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశాను. ఆ చిత్రంలో అభి మంచి పాత్ర చేశాడు. మేము చాలా ఏళ్లు బెస్ట్ ఫ్రెండ్స్‌గా ఉన్నాం. కందిరీగ సినిమాలో తెలంగాణ యాసలో డైలాగులు రాసేందుకు అభి సాయం చేశాడు. అదిరే అభిగా 'జబర్దస్త్'తో తెలుగు ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు దర్శకుడిగానూ 'చిరంజీవ' చిత్రంతో మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను. రాజ్ తరుణ్‌కు ఈ సినిమా మంచి కమ్ బ్యాక్ కావాలి. 'చిరంజీవ' చిత్రం ఘన విజయం సాధించాలి" అని డైరెక్టర్ అనిల్ రావిపూడి తెలిపారు.

**ఆహాలో చిరంజీవ మూవీ**

రాజ్ తరుణ్, కుషిత కల్లపు జోడీగా నటించిన చిత్రం 'చిరంజీవ'. అభినయ కృష్ణ దర్శకత్వం వహించారు. రాహుల్ అవుదొడ్డి, సుహాసినీ రాహుల్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 7 నుంచి 'ఆహా' ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ఈ సినిమా ప్రీమియర్ షోకి, ప్రెస్ మీట్‌కి అనిల్ రావిపూడి అతిథిగా హాజరయ్యారు.

**పన్నెండేళ్లుగా ట్రై చేస్తున్నా..**

రాజ్ తరుణ్ మాట్లాడుతూ- "ఈ చిత్రం కోసం అభి మా అందరి కంటే ఎన్నో రెట్లు ఎక్కువ కష్టపడ్డాడు" అని తెలిపారు. "'చిరంజీవ' అందర్నీ నవ్విస్తుంది" అన్నారు రాహుల్ అవుదొడ్డి. అభినయ కృష్ణ మాట్లాడుతూ- "పది పన్నెండేళ్ల నుంచి దర్శకుడిగా ప్రయత్నాలు చేస్తున్నాను. ఆహా నుంచి శ్రావణిగారికి 'చిరంజీవ' కథ నచ్చడంతో ఈ సినిమా తీశారు" అన్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com